


ముఖ్యమంత్రి చంద్రబాబుతో చిరంజీవి భేటీ

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సోమవారం 14 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 120 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ధరల నియంత్రణతో.. ఉపశమనం

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ధరల భారం ప్రజలపై పడకుండా సివిల్ సప్లైశాఖ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ధరల నియంత్రణ విషయంలో ప్రజలకు ఉపశమనం కల్పించేలా చర్యలు ఉంటేనే వారు హర్షిస్తారని, ఆ స్థాయిలో అధికారులు ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. విజిలెన్స్ డిపార్టుమెంట్ క్రియాశీలకంగా పనిచేయాలని, వ్యాపారులు కూడా సహకరించేలా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సాధ్యమైనంత వరకు ప్రజలపై నిత్యావసరాల భారం పడకుండా చూడాలని ఆదేశించారు. డిమాండ్, సప్లై మధ్య



వ్యత్యాసానికి గత కారణాలను విశ్లేషించి చర్యలు చేపట్టాలని, ధరలు పెరిగిన తర్వాత తగ్గించే ప్రయత్నం చేయడం, సబ్సిడీలో అందించడం కంటే, మూడు శాఖలు నిరంతర పర్యవేక్షణ ద్వారా ధరల పెరుగుదలను ముందుగానే గ్రహించి అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యావసరాల ధరల నియంత్రణకు, తాత్కాలికంగా, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించి పలు సూచనలు చేశారు.

- మిగతా 2లో..

## లెబనాన్‌లో మసీదుపై ఇజ్రాయిల్ దాడి



**బీరుట్-సూర్య వాస్తవం**

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నాయి. లెబనాన్ దక్షిణ గ్రామమైన క్ఫర్ టిబ్నిట్‌లోని ఓ మసీదును ఇజ్రాయిల్ పూర్తిగా ధ్వంసం చేసినట్లు ప్రభుత్వ ఆధీనంలోని మీడియా తెలిపింది. ఆదివారం తెల్లవారుజామున 3.45 గంటలకు శత్రు విమానాలు క్ఫర్ టిబ్నిట్‌లోని గ్రామం మధ్యలో ఉన్న మసీదును లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడి చేపట్టిందని ఓ ప్రకటనలో

- మిగతా 2లో..

## ఏపీలో భారీ వర్ష సూచన




**కుంచనపల్లి-సూర్య వాస్తవం**

ఐఎండి సూచనల ప్రకారం ఆగ్నేయ బంగాళాఖాతం, పక్కనే ఉన్న హిందూ మహాసముద్రం వరకు ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో నైరుతి బంగాళాఖాతంలో సోమవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీని వలన రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 14 నుంచి 17 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాల వెంబడి గంటకు 35 కి.మీ నుండి 55 కి.మీ వేగంతో ఈదురగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సోమవారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇదిలావుండగా ఆదివారం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కోనసీమ,

- మిగతా 2లో..

## హంతకులు బెయిల్‌పై విడుదల



**బెంగళూరు-సూర్య వాస్తవం**

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, ఉద్యమకారిణి గౌరీ లంకేష్ హత్య కేసులో కీలక నిందితులు పరశురామ్ వాఘ్మోర్, మనోహర్ యాదవ్‌లు బెయిల్‌పై విడుదలయ్యారు. అక్టోబర్ 9న ప్రత్యేక కోర్టు వీరికి బెయిల్ మంజూరు చేసింది. 11న పరప్పన అగ్రహార జైలు నుండి వీరిద్దరు విడుదలయ్యారు. వాఘ్మోర్, యాదవ్‌లతో పాటు అమోల్ కాలే, రాజేష్ డి బంగేరా, వాసుదేశ్ సూర్యవంశీ, రుషికేష్ దేవదేకర్, గణేష్ మిస్కిన్, అమిత్ రామచంద్ర బద్దీలకు కూడా అక్టోబర్ 9న బెయిల్ మంజూరైంది. 2017, సెప్టెంబర్ 5న గౌరీ లంకేష్‌ను బెంగళూరులోని ఆమె నివాసం వెలుపల నిందితులు కాల్చిచంపిన సంగతి తెలిసిందే. 25 మంది నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారిపై

- మిగతా 2లో..

## నేటి నుంచి పల్లెపండగ

### ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



**అమరావతి-సూర్య వాస్తవం**

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యాన రూపొందించిన 'పల్లెపండగ-పంచాయతీ వారోత్సవాలు' కార్యక్రమం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యేల సూచనలతో నియోజకవర్గాల వారీ షెడ్యూల్‌ను అధికారులు రూపొందించారు. కార్యక్రమంలో రూ.30 వేల కోట్ల వ్యయంతో 4,500 అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో ఈ పనులను ఎంపిక చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమంలో చేపట్టిన, పూర్తి చేసిన పనుల వివరాలను ప్రజలు సులువుగా తెలుసుకునేందుకు బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు ఉపాధి పథకంలో నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, వాటి వివరాలను, జియో ట్యాగింగ్‌ను పిఆర్1 యాప్‌లో నమోదు చేయాల్సి ఉందని, సోషల్ ఆడిట్ అనంతరమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని ఇప్పటికే విడుదల చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించారు.

## ముగిసిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుమల-సూర్య వాస్తవం**

తిరుమల శ్రీవారి ఆలయంలో తొమ్మిది రోజులపాటు జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7 గంటలకు బంగారు తిరుచ్చి ఉత్సవం జరిగింది. అనంతరం ధ్వజావరోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలు విజయవంతం**

శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, సామాన్య

- మిగతా 2లో..

## సిద్ధిక్ మృతిపై పలువురు నేతల దిగ్భ్రాంతి



**ముంబయి-సూర్య వాస్తవం**

మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ దారుణ హత్యపై ఆదివారం పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్‌సిపి నేత బాబా సిద్ధిక్ హత్య బాధ కలిగించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. మహారాష్ట్రలో శాంతి భద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తారు. ఈ ఘటనకు షిండే ప్రభుత్వం బాధ్యత వహించాలని, న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. బాబా సిద్ధిక్ దారుణ హత్య తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని, బాధ కలిగించిందని పీపుల్స్

- మిగతా 2లో..

## చరిత్రలో విజయనగరానికి సమున్నత స్థానం

- శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- కనుల పండువగా ఉత్సవ ప్రారంభ ర్యాలీ
- ఘనంగా ప్రారంభమైన విజయనగరం ఉత్సవాలు

**విజయనగరం కోట -సూర్య వాస్తవం**

విద్యలనగరంగా వినుతికెక్కిన విజయనగరానికి చరిత్రలో సమున్నత స్థానం ఉందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విజయనగరం ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అయోధ్యామైదానంలో జరిగిన ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి సభాపతి అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యా, సాంస్కృతిక సేవలకు సకల ఆస్తులను దారపోసిన విజయనగరం మహారాజుల త్యాగనిరతిని కొనియాడారు. ఈ నేలలో నడయాడిన మహానుభావులు చేసిన సేవలను స్ఫురణకు తెచ్చుకొని నివాళులర్పించారు. మన ప్రాంత వైభవాన్ని, ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ముగిసిన శ్రీవారి సాలకట్ల
# బ్రహ్మోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)
యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడిలోని అన్ని విభాగాల సమన్వయంతో సేవలందించామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. టిటిడి కల్పించిన సౌకర్యాలపై యాత్రికులు సంతప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 నుండి 11వ తేదీ వరకు 8 రోజులపాటు జరిగాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అర్చకులు, అధికారులు, సిబ్బంది, కళాకారులు, శ్రీవారి సేవకులు, ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని విధాలా సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీసు, ఆర్‌టిసి, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ధరల నియంత్రణతో ఉపశమనం

(మొదటిపేజీ తరువాయి)
బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కటిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో పామాయిల్, కూరగాయలు, పప్పుల వంటి ఉత్పత్తులు పెంచేందుకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. పెద్దయెత్తున గిడ్డంగులను అందుబాటులోకి తేవడం ద్వారా రైతులకు, వినియోగదారులకు కూడా న్యాయం చేయొచ్చని సిఎం సూచించారు. నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రైతు బజార్లలో కౌంటర్ల ద్వారా చేపట్టిన అమ్మకాలపై జరిగిన చర్చలో పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, కందిపప్పు, టమోటా, ఉల్లిపాయ లు రైతు బజార్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ ధర కంటే రూ.10 నుంచి రూ.15 తక్కువకు అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సమీక్షలో పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరుకాగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.

## లెబనాన్‌లో మసీదుపై
# ఇజ్రాయిల్ దాడి

(మొదటిపేజీ తరువాయి)
తెలిపారు. ఈ దాడిలో మసీదు పూర్తిగా ధ్వంసమైందని అన్నారు. ఈ మసీదు 100 ఏళ్ల నాటిదని, ప్రత్యేక ప్రార్థనల కోసం నిర్వహించేవారని గ్రామ మేయర్ ఫౌద్ యాసిన్ పేర్కొన్నారు. దక్షిణ లెబనాన్‌లోని రమ్య గ్రామంలోని చొరబడేందుకు యత్నించిన ఇజ్రాయిల్ దళాలను హిజ్బుల్లా అడ్డుకుందని అన్నారు. తమ వైద్య సిబ్బందిపై, ఐరాస శాంతి పరిరక్షక బృందం (యుఎన్ సభ్యులు )పై  కూడా దాడి జరిగిందని, వారికి గాయాలయ్యాయని లెబనీస్ రెడ్‌క్రాస్ ఓ ప్రకటనలో పేర్కొంది. సిర్బిన్‌లోని ఓ ఇంటిపై వైమానిక దాడి జరిగిందని, అక్కడికి వెళ్లిన లెబనీస్ రెడ్‌క్రాస్ అంబులెన్స్ బృందం, ఐక్యరాజ్యసమితి మధ్యంతర దళం (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్) సభ్యులపై మరోసారి దాడి జరిగిందని తెలిపింది. గాయపడిన వారి కోసం వెతుకుతుండగా అదే నివాసంపై రెండోసారి బాంబు దాడి జరిపిందని, వారికి గాయాలయ్యాయని రెడ్‌క్రాస్ ఆ ప్రకటనలో పేర్కొంది. రెండు అంబులెన్స్‌లు దెబ్బతిన్నాయని తెలిపింది. ఇజ్రాయిల్ దాడుల్లో మరో యుఎన్ సభ్యుడు గాయపడ్డాడని లెబనాన్‌లోని యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ పేర్కొంది. కాల్పుల్లో గాయపడిన యుఎన్ సభ్యుని పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. ఈ వారం ప్రారంభంలో దక్షిణ లెబనాన్‌లోని నఖౌరాలోని యునిఫిల్ వాచ్‌టవర్‌పై ఇజ్రాయిల్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు యుఎన్ సభ్యులు గాయపడిన సంగతి తెలిసిందే.

**యుఎన్ సభ్యులపై దాడిని ఖండించిన పలు దేశాలు**

యుఎన్ సభ్యులపై దాడిని పలు దేశాలు ఖండించాయి. దాడి ఘటనపై ఫ్రాన్స్ ఇజ్రాయిల్ రాయబారికి నోటీసులిచ్చింది. ఈ దాడులు ఇటలీ, స్పెయిన్ ఖండించాయి. యుఎన్ సభ్యులపై ఇజ్రాయిల్ తన శత్రు చర్యలను నిలిపివేయాలని రష్యా పేర్కొంది. యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ దళాలపై దాడులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ అమెరికా ఇజ్రాయిల్‌కు సూచించింది.

# హంతకులు బెయిల్‌పై విడుదల

(మొదటిపేజీ తరువాయి)
చార్జిషీటు దాఖలు చేశారు. ఇప్పటి వరకు 18 మంది బెయిల్‌పై విడుదలయ్యారు. బెంగళూరు సెంట్రల్ జైలు నుండి విడుదలైన నిందితులను హిందూత్వ సంఘాలైన సంఘ్ పరివార్, శ్రీరామ్ సేనలు సన్మానించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కర్ణాటకలోని విజయపురలోని స్వగ్రామానికి తిరిగి వచ్చిన వారికి హిందూ సంఘాల నేతలు పూలమాలలు వేసి, కాషాయ శాలువాలతో సత్కరించారు.  నినాదాలతో స్వాగతం పలికారు. వారిద్దరిని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు తీసుకెళ్లి, పూలమాల వేశారు. గౌరీ లంకేష్ హత్య కేసులో నిందితులను హిందూత్వ సంఘాలు, బిజెపి నేతలు  సన్మానించడం  ఇదే మొదటి సారికాదు. ఈ ఏడాది ఆగస్టులో బిజెపి మాజీ ఎంపి ప్రతాప్ సింహ నిందితుడు కె.టి. నవీన్ కుమార్ నివాసానికి వెళ్లి మరీ సన్మానించారు.

## సిద్ధిక్ మృతిపై
# పలువురు నేతల దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి)
డెమోక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు ముఫ్తీ పేర్కొన్నారు. మాజీ మంత్రికి వై కేటగిరీ భద్రత ఉన్నప్పటికీ, పట్టపగలు ఈ హత్యకు గురవడం ఆందోళన కలిగించిందని అన్నారు. మహారాష్ట్ర మాజీ మంత్రి, అజిత్ పవార్ నేతృత్వంలోని  నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత బాబా సిద్ధిక్ దారుణ శనివారం హత్యకు గురైన సంగతి తెలిసిందే. బాబా సిద్ధిక్‌ను  తామే హత్య చేసినట్లు లారెన్స్ బిష్ణోరు గ్యాంగ్ ప్రకటించింది. గతంలో ఈ గ్యాంగ్ బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్‌పై దాడికి యత్నించింది. ఎన్‌సిపి నేత, మాజీ మంత్రి  బాబా సిద్ధిక్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) ఆదివారం  ఓ ప్రకటనలో తెలిపింది. 2004-2008 మధ్య కాలంలో మహారాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా, మహారాష్ట్ర హౌసింగ్ అండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంహెచ్‌ఎడిఎ) చైర్మన్‌గా పనిచేసినందున అధికార  లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది.  ఈఘటనపై విచారణ చేపడుతున్నట్లు ప్రకటించింది.

# చరిత్రలో విజయనగరానికి సమున్నత స్థానం

(మొదటిపేజీ తరువాయి)
ఉందని అన్నారు. విజయనగరం పైడిమాంబ అత్యంత శక్తివంతమైన తల్లి అని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అని పేర్కొన్నారు.

రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ, అమ్మవారి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడిమాంబ దయ రాష్ట్రంపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.

రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, విజయనగరం ఉత్సవాల్లో భాగస్వాములు కావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విజయనగరం గౌరవాన్ని, కీర్తిని నిలబెట్టడానికి ఈ ఉత్సవాలు దోహదం చేస్తాయని అన్నారు. విజయనగరం ఖ్యాతిని, చరిత్రను వివరించే విధంగా లేజర్‌షోను రూపొందించడం జరిగిందన్నారు. ఊరంతా పండుగ వాతావరణం నెలకొందని, చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఉత్సవ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ 24వ సారి నిర్వహిస్తున్న ఈ విజయనగరం ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. 12 వేదికలపై వివిధ రకాల సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ఉత్సవాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**కనుల పండువగా ఉత్సవ ర్యాలీ**

విజయనగరం ఉత్సవాల ప్రారంభర్యాలీ కన్నుల పండువగా జరిగింది. విజయనగరం పట్టణానికి పండుగ శోభను తెచ్చింది. పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ అయోధ్యామైదానం వరకు సాగింది. కోలాటాలు, తప్పెటగుళ్లు, బిందెల నృత్యం, కర్రసాము, కత్తి సాము, విచిత్ర వేషాలు, వివిధ జానపద కళారూపాలు, ఒంటెలు, గుర్రాలు, దేశ నాయకులు, కవులు, కళాకారులు, సాహితీ వేత్తలు, విద్యార్ధులు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో సుమారు 55 బృందాలతో, వేలాదిమంది ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని అతిధులంతా కోటవద్దనుంచి తిలకించి ఉత్సాహపరిచారు. ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి ఈ ర్యాలీకి ఇన్‌ఛార్జిగా వ్యహరించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, మాజీ ఎంఎల్‌ఏ ఆర్‌పి భంజ్‌దేవ్, జిల్లా అధికారులు, ఆయా వేదికల ఇన్‌ఛార్జిలు, వివిధ పార్టీల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో చిరంజీవి భేటీ

## సిఎం సహాయనిధికి రూ.1 కోటి చెక్కు అందజేత

**అమరావతి-సూర్య వాస్తవం:** ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు సాయం చేయడం మన బాధ్యత అని కేంద్ర మాజీ మంత్రి, మెగస్టార్ చిరంజీవి అన్నారు. ఇటీవల వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడానికి తాను, తన తనయుడు, ప్రముఖ నటుడు రామ్ చరణ్ ప్రకటించిన చెరో రూ.50 లక్షలకు సంబంధించిన చెక్‌లను ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని నివాసంలో చంద్రబాబుతో చిరంజీవి సమావేశమ య్యారు. ఈ వివరాలను చంద్రబాబు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి చిరంజీవికి, రామ్‌చరణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మానవ సేవలో చిరంజీవి ఎల్లప్పుడూ ముందుంటారని, వరదల వల్ల నష్టపోయిన జీవితాలను పునర్నిర్మించడంలో వారి సహకారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. దీనిపై చిరంజీవి స్పందిస్తూ తమపై చంద్రబాబు చూపించిన ఆదరణలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు విపత్తులు ఎదురైనప్పుడు సాయం అందించడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. వరదల సమయంలో చంద్రబాబు చేపట్టిన సహాయక చర్యలు ఆదర్శప్రాయమని కొనియాడారు.

# గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.988 కోట్లు

## రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ స్థానిక సంస్థల కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.988 కోట్లకుపైగా మొదటి విడత విడుదలైంది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ప్రటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ స్థానిక సంస్థలకు (ఆర్‌ఎల్‌బి) 2024-25 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌ల మొదటి విడతను కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రానికి అన్‌టైడ్ గ్రాంట్లు మొత్తం రూ.395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్‌లు మొత్తం రూ.593.2639 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులు రాష్ట్రంలో సక్రమంగా ఎన్నికైన తొమ్మిది అర్హతగల జిల్లా పంచాయతీలు, 615 అర్హతగల బ్లాక్ పంచాయతీలు, 12,853 అర్హతగల గ్రామ పంచాయతీలకు సంబంధించినవని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ పేర్కొంది. అన్‌టైడ్ గ్రాంట్లు వ్యవసాయం, గ్రామీణ గృహాల నుంచి విద్య, పారిశుధ్యం వరకు రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లోని 29 విషయాల్లో నిర్దిష్ట స్థానిక అవసరాలను పరిష్కరించేందుకు పంచాయతీలను అనుమతిస్తుందని, అయితే, ఈ నిధులు జీతాలు లేదా ఇతర ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చుల కోసం ఉపయోగించకూడదని పేర్కొంది. టైడ్ గ్రాంట్లు పారిశుధ్యం, బహిరంగ మలవిసర్జన రహిత (ఒడిఎఫ్) స్థితి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, నీటి రీసైక్లింగ్, గృహ వ్యర్థాల శుద్ధితో సహా నీటి నిర్వహణ వంటి ప్రధాన అంశాలపై ఖర్చు చేయాలంది. ఈ గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రంతోపాటు రాజస్థాన్‌కు కూడా విడుదల చేసింది. రాజస్థాన్‌కు మొత్తం రూ.1,267 కోట్లు విడుదల చేసింది. ఆ రాష్ట్రంలో ఎన్నికైన 22 అర్హత గల జిల్లా పంచాయతీలు, 287 అర్హత గల బ్లాక్ పంచాయతీలు, 9,068 అర్హత గల గ్రామ పంచాయతీలకు రూ.507.1177 కోట్ల అన్‌టైడ్ గ్రాంట్లు, రూ.760.6769 కోట్ల టైడ్ గ్రాంట్లు విడుదల చేసింది.

# నేడు మద్యం షాపులకు లాటరీ

**- ఉదయం 8 నుంచి ప్రారంభం**
**- కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు**

**అమరావతి-సూర్య వాస్తవం:** మద్యం షాపులకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తికావడంతో అందరి దృష్టి లాటరీ తీయడంపైనే ఉంది. జిల్లాలో ఎంపిక చేసిన ప్రత్యేక కేంద్రంలో జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో సోమవారం లాటరీ నిర్వహించనున్నారు. ఈ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసుశాఖ గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంది. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు దరఖాస్తుదారులు ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు. లాటరీ ప్రక్రియ సోమవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుంది. దరఖాస్తుదారులు ఉదయం 7 గంటలకే ఈ కేంద్రానికి చేసుకోవాల్సి ఉంది. లాటరీ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎంపికైన వారి వివరాలను అధికారులు వెల్లడిస్తారు. మరోవైపు మద్యం దుకాణాలకు ఆయా ప్రాంతాల్లో జనాభాను బట్టీ లైసెన్స్ ఫీజు రూ.50, 55, 65, 85 లక్షలుగా నాలుగు శ్లాబులను ఏర్పాటు చేశారు. ఎంపికైన అభ్యర్థులు లైనెన్స్ ఫీజు 6 వాయిదాల్లో చెల్లించేందుకు అవకాశం కల్పించారు. మొదటి వాయిదాను 24 గంటల వ్యవధిలో చెల్లించాల్సి ఉంటుంది. లైసెన్స్ ఫీజు రెండో ఏడాది 10 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను 15వ తేదీ పూర్తి చేసి షాపులను లాటరీలో ఎంపికైన వారికి అప్పగిస్తారు. 16వ తేదీ నుంచి ప్రైవేటు మద్యం షాపులు అమ్మకాలను ప్రారంభించనున్నాయి. నూతన పాలసీలో భాగంగా గతంలో లభించని అన్ని బ్రాండ్ల మద్యం కూడా షాపుల్లో అందుబాటులో ఉంటుంది. తక్కువ రకం మద్యం క్వార్టర్ బాటిల్ రూ.99లకే విక్రయాలు చేపట్టనున్నారు. అన్ని బ్రాండ్లపై వ్యాపారులకు 20 శాతం మార్జిన్ కల్పించారు. నూతన విధానంలో పన్నులను 10 నుంచి 6 రకాలకు ప్రభుత్వం తగ్గించింది. వీటిలో ఎక్సైజ్ డ్యూటీ, ఆర్‌ఇటి, ఎఆర్‌ఇటి, విఎటి, స్పెషల్ మార్జిన్, రౌండ్ ఆఫ్ ప్రైస్‌లు ఉన్నాయి.

## ఏపీలో భారీ
# వర్ష సూచన

(మొదటిపేజీ తరువాయి)
తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ , అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# టిడిపి కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులు సిఐడికి అప్పగింత

**- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**





**గుంటూరు-సూర్య వాస్తవం:** వైసిపి హయంలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి కేసుల విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ రెండు కేసుల దర్యాప్తును సిఐడికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేసుల దర్యాప్తును సిఐడికి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు మంగళగిరి, తాడేపల్లి పోలీసులు ఈ కేసులను విచారిస్తున్నారు. శాంతి భద్రతలకు సంబంధించి విధులు, విఐపిల పర్యటనల్లో నిమగం కావాల్సిన పోలీసులకు ఈ కేసులు శిరోభారంగా మారాయి. దీంతో ఈ కేసుల దర్యాప్తును సిఐడికి అప్పగించింది. కేసుల విచారణకు సంబంధించిన ఫైళ్లను మంగళగిరి డిఎస్‌పి మురళీకృష్ణ సోమవారం గుంటూరులోని సిఐడి అధికారులకు అప్పగించనున్నారు. 2021 అక్టోబరు 19న వైసిపికి చెందిన దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, నందిగం సురేష్ తదితరుల నాయకుల సారధ్యంతో కార్యకర్తలు మూకుమ్మడిగా టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్‌తో సహా పలువురిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపట్టారు. అలాగే చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్, నందిగం సురేష్ తదితరులపై కేసులు నమోదయ్యాయి. పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న సురేష్ ఇప్పటికే అరెస్టై జైలులో ఉన్నారు. వీరి విచారణ సందర్భంగా మంగళగిరిలో తరచూ ఇబ్బందులు ఎదురవుతుండడంతో ఈ కేసుల విచారణ వేగవంతం చేయడానికి ప్రభుత్వం సిఐడికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# అల్పపీడనం నేపథ్యంలో అప్రమత్తం


**-14 నుంచి 16 వరకు భారీ వర్షాలు**
**- ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు**
**- అధికారులకు హెూంమంత్రి అనిత ఆదేశం**



**అమరావతి-సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 14, 15, 16 తేదీల్లో విస్తారంగా వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో పోలీస్, విపత్తుల నిర్వహణశాఖ అప్రమత్తంగా ఉండాలని హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. తుపానుతో ముప్పు వాటిల్లకుండా అన్ని జిల్లాల కలెక్టర్లతో హెూంమంత్రి ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్‌లు ఏర్పాటుచేసి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురవనున్న నేపథ్యంలో గండ్లు పడే కాలువలు, గట్లను గుర్తించి పర్యవేక్షించాలని సూచించారు. ఏలూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి, పల్నాడు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు కూడా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పొంగే అవకాశమున్న ప్రాంతాల్లో రైతులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు బయటకు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఎస్‌డిఆర్‌ఎఫ్ శాఖలన్నీ సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా నియంత్రించే చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.




## బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కలిసిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి




**డోన్, సూర్య వాస్తవం:** ఆదివారం రోజు వేల్పునూరులో వారి స్వగృహం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి. కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వివాహ వేడుకలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్, సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లాలో శివ గార్డెన్ నందు జరుగు వివాహ వేడుకకు బంధు, మిత్రులు కుటుంబంలోని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.

## వివాహ వేడుకకు హాజరైన ఏపీఎస్ఎస్డీసీఎల్, ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి



**డోన్, సూర్య వాస్తవం:** ఆదివారం రోజు బేతంచేర్ల పట్టణంలో టిటిడి కళ్యాణ మంటపం నందు విజయ్ కుమార్ పిలుపుమేరకు విజయ్ కుమార్, స్వప్న గార్ల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, అదేవిధంగా బేతంచేర్ల టిడిపి నాయకులు హాజరయ్యారు.

## ధ్యాన మెగా శాకాహార సద్భావన ర్యాలీ



**ప్యాపిలి, సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం హనుమంతరాయునిపల్లి శ్రీకృష్ణ పిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం, అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ జరిగింది అలాగే, రాజశేఖర్ యాదవ్, హెచ్ఆర్ పల్లి, ఆదివారం రోజు చాలా అద్భుతంగా శాఖాహార ర్యాలీ పాటు రాజశేఖర్ యాదవ్ కుమారుడు బర్త్డే అంగరంగ వైభవంగా జరిగింది. ధ్యానం పాల్గొన్న వారంతా బాబుకు ఆశీర్వదించడం జరిగింది రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ధ్యాన మెగా శాకాహార సద్భావన ర్యాలీజరిగింది.

## 105 మద్యం షాపులకు లక్కీడ్రా

**- బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



నంద్యాల, సూర్య వాస్తవం ప్రతినిధి: నంద్యాల జిల్లాలో 105 మద్యం షాపులకు సంబంధించి రేపు జరగనున్న లక్కీ డ్రా ప్రక్రియ నంద్యాల పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద గల సెంటినరీ హాల్ నందు నిర్వహించడం జరుగుతుంది. 105 మద్యం షాపులకు 2221 మంది ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. లాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపుల వేలం నిర్వహణ కోసం 9 మంది ఇన్స్పెక్టర్లు 15 మంది ఎస్ఐ లు ,44 మంది హెడ్ కానిస్టేబుల్ ల్లు ,54 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ,06 మంది ఉమన్ కానిస్టేబుళ్లు 03 హొంగార్డులు మొత్తం 131 మంది పోలీసు అధికారులు వారి సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, వి.రాముడు, ఇన్స్పెక్టర్లు సూర్యమౌళి, హనుమంతు నాయక్, వంశీధర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# క్యాడర్‌లో కదలిక కోసం జగన్

**విజయవాడ-సూర్య వాస్తవం**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ మారిపోతున్న నేతలు ఉన్న నియోజవవర్గాల నుంచి క్యాడర్ ను పిలిపించుకుని మాట్లాడుతున్నారు. అలాగే జిల్లాలకు పార్టీ అధ్యక్షుల్ని కూడా నియమిస్తున్నారు. వీలైనంత వరకూ సీనియర్ నేతల్ని నియమిస్తున్నారు. అందర్నీ యాక్టివ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. జనవరిలో నుంచి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. ఈ లోపు పార్టీ కార్యకర్తలకు, క్యాడర్ కు నమ్మకం కలిగించేందుకు గుడ్ బుక్ ప్రస్తావన తీసుకు వచ్చారు. పార్టీ కోసం కష్టపడిన వారందర్నీ గుర్తుంచుకుంటామని గుడ్ బుక్‌లో పేర్లు రాసుకుని అధికారంలోకి రాగానే మేలు చేస్తామని అంటన్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై భయపడకుండా పోరాడాలని పిలుపుస్తున్నారు. వైసీపీ ఓడిపోయిన తర్వాత క్యాడర్ చాలా వరకూ సైలెంట్ అయిపోయింది. స్థానిక సంస్థల్లో ఉన్న క్యాడర్ పార్టీ మారిపోతోంది. పదవులు లేని వాళ్లు సైలెంట్ అయిపోతున్నారు. దీనికి కారణం టీడీపీని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేధించడం వల్లేనని ఇప్పుడు వారు కూడా అదేబాటలో వెళ్తే తాము తీవ్రంగా ఇబ్బందలు పడాల్సి వస్తుందని ఎక్కువ మంది ఆందోళన చెందుతున్నారు. వీరందరికీ ధైర్యం ఇచ్చేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే లాయర్లను అందుబాటులో పెట్టారు. ఏవైనా కేసులు అయితే తాము అండగా ఉంటామని చెబుతున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలు ఇప్పటికే సైలెంట్ అయ్యారు. చాలా మందిపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జగన్ అందరికీ భరోసా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆయన వెంట ఉంటూ . పదేళ్ల పాటు ఆయనతో పాటు కలిసి నడిచిన వారిని అధికారంలోకి వచ్చాక జగన్ పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. సోషల్ మీడియా కోసం పని చేసిన వారినీ పట్టించుకోలేదని చివరికి పెయిడ్ సోషల్ మీడియా పై ఆధారపడాల్సి వచ్చిందన్న అసంతృప్తి క్యాడర్ లో ఉంది. ఇక ద్వితీయ శ్రేణి నేతలు తమను జగన్ పూర్తిగా రోడ్డున పడేశారని అనుకున్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకు రావడం వల్ల పాలనలో పార్టీ క్యాడర్ కు పని లేకుండా పోయిది. జగన్ కూడా వాలంటర్లకే ప్రాధాన్యం ఇచ్చారు. వారినే లీడర్లను చేస్తామని కూడా ప్రకటించారు. ఈ పరిణామాలతో గత ఎన్నికల్లో క్యాడర్ కూడా వైసీపీకి గట్టిగా పని చేయలేదన్న వాదన ఉంది. ఆ అసంతృప్తిని జగన్ గమనించారని అందుకే గుడ్ బుక్ అని చెబుతున్నారు. జగన్ బయటకు రాకుండా పార్టీ క్యాడర్ ను మాత్రమే తెరపైకి వచ్చేలా చేయడానికి ప్రయత్నిస్తే ఆ వ్యూహం ఫెయిల్ అవుతుందని జగన్ నాయకడిగా ముందుండి నడిపిస్తేనే ప్రయోజనం ఉంటుందన్న వాదన వినిపిస్తోంది. అందుకే జగన్మోనహన్ రెడ్డి జనవరి నుంచి క్షేత్ర స్థాయిలో పర్యటనలకు రెడీ అవుతున్నారని చెబుతున్నారు. వైసీపీ హయాంలో నారా లోకేష్, చంద్రబాబు పర్యటనల సమయంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడేవి. జగన్ పర్యటనలో అలాంటివి ఏర్పడినా జగన్ ముందుకు వెళ్తే.. ప్రభుత్వాన్ని ఎదిరించవచ్చని.. గొడవలు జరుగుతాయని అనుకుని ఆగిపోతే క్యాడర్ లో ధైర్యం రాదని చెబుతున్నారు. మొత్తంగా జగన్ పార్టీ క్యాడర్ ను యాక్టివ్ చేసేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారని అనుకోవచ్చు.

# రోజా కంటే శ్యామలే బెటరా..!

**తిరుపతి-సూర్య వాస్తవం**





మాజీ మంత్రి రోజా సెల్వమణి వైసీపీ నేతల్లో ప్రస్తుతం అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న నేతల్లో ఒకరు ? పార్టీ ఓటమి తర్వాత బూతు మంత్రులు అనిపించున్న వారంతా తెరమరుగైపోయినా? రోజా మాత్రం అప్పుడప్పుడు మీడియాలో ఫోకస్ అవుతున్నారు ? అయితే రికార్డెడ్ వీడియోస్ రిలీజ్ చేస్తూ, ట్వీట్లకే పరిమితమవుతున్నారు .. దాంతో అసలు ఆమె ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుపట్టకుండా తయారైంది? ఒకవైపు యాంకర్ శ్యామల వంటి వారు వైసీపీ అధికార ప్రతినిధి హోదాలో మీడియా ముందుకొస్తున్నా? రోజా మీడియాకు ముఖం చాటేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులోని పుంగనూరులో బాలిక అదృశ్యమై హత్యకు గురైన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ ఘటనపై తక్షణమే స్పందించిన ప్రభుత్వం హత్యకు కారణాలు గుర్తించి.. నిందితులను అరెస్ట్ చేయడంలో సక్సెస్ అయింది. ఆ బాలికను ఆర్థిక లావాదేవీల కారణంగా హత్య చేశారని పోలీసులు ప్రకటించినా.. వైసీపీ నేతలు మాత్రం బాలికపై అత్యాచారం జరిగిందని రాద్ధాంతం చేశారు. కక్షపూరితంగా జరిగిన ఆ హత్యకు రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి రోజా.. ప్రీ రికార్డెడ్ వీడియో రిలీజ్ చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాల్లో చిన్నారులకు రక్షణ లేకుండా పోతుందని.. ఆడపిల్లలను స్కూళ్లకు పంపించాలంటే తెగ భయమేస్తుందని తెగ ఆవేదన వ్యక్తం చేశారు. సీన్ కట్ చేస్తే పుంగనూరు బాలిక హత్యపై అంత రాద్ధాంతం చేసిన వైసీపీ యూటర్న్ తీసుకుంది? బాలిక కుటుంబాన్ని పరామర్శించడానికి వైసీపీ అధ్యక్షుడు జగన్ వస్తున్నారని ప్రకటించిన మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరుసటి రోజే జగన్ టూర్ రద్దైందని ప్రకటించారు. ప్రభుత్వం ఆ ఘటనపై సకాలంలో స్పందించిందని, అందుకే జగన్ పర్యటన రద్దు చేసుకున్నారని వివరణ ఇచ్చారు. పెద్దిరెడ్డి అంత క్లారిటీ ఇచ్చినప్పటికీ రోజా తిరిగి ఆ ఘటనపై స్పందించలేదు. ఇంతలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో 16 ఏళ్ల బాలికపై అత్యాచారం ఘటన వెలుగు చూసింది. బాలిక అపరస్మారక స్థితికి చేరుకోవడంతో నిందితులు ఆమెను తిరిగి ఆటోలో ఎక్కిస్తుండగా, స్థానికులు పట్టుకుని వారిని పోలీసులకు అప్పగించారు. బాలిక బంధువు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదులోకి తీసుకున్నారు. దానిపై రోజా ట్విట్టర్లో స్పందించారు. 'డిప్యూటీ సీఎం సొంత ఇలాఖాలోనే ఓ మైనర్ బాలికపై దారుణం జరిగితే చర్యలు లేవు" అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు రోజా. అంతకు ముందు వరదల సమయంలో కూడా రోజా ప్రభుత్వ సహాయక చర్యలపై అవగాహన లేకుండా విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు. సీఎం సహా మంత్రులు వరద నీటిలో తిరుగుతూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తుంటే. ప్రభుత్వ పెద్దలపై అనుచిత వ్యాఖ్యలు చేసి విమర్శలు మూట గట్టుకున్నారు. తర్వాత తిరుమల లడ్డూ వివాదంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడి విమర్శలు మూట గట్టుకున్నారు స్పాట్ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రోజా నోటి దూకుడు ఏ స్థాయిలో ఉండేదో అందరికీ తెలిసిందే. ఆ నోటి దూకుడు పార్టీకి తీవ్ర నష్టం చేసిందని వైసీపీ నేతలే అంటున్నారు. అందుకే ఆమెకు జగన్ అధికార ప్రతినిధి హోదా కూడా ఇవ్వలేదని, అందుకే ఆమె ఉనికి కోసం రికార్డెడ్ వీడియోలు రిలీజ్ చేస్తూ.. ఎక్స్ వేదికగా రెచ్చిపోతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోజా కంటే రాజకీయాల్లో జూనియర్లు, అసలు రోజాకు ఏ రకంగా సమఉజ్జీ కాని యాంకర్ శ్యామల వంటి వారి వైసీపీలో అధికార ప్రతినిధి హోదా దక్కింది. శ్యామల రాజకీయంగా ఉనికి చాటుకోవడానికి ప్రెస్ మీట్లు పెడుతూ హడావుడి చేయాలని చూస్తున్నారు. సొంత సెగ్మెంట్ నగరిలో కనీసం అడుగుపెట్టలేకపోతున్న రోజా ఓటమి తర్వాత తెరచాటు రాజకీయాలకే పరిమితమవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రజా శాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- సత్ప్రవర్తనతో జీవించాలని,**
**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని**
**చెడు నడత గల వారికి కౌన్సెలింగ్**



**నంద్యాల, సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నేడు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను (రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు) సంబంధిత పోలీసు అధికారులు స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హిస్టరీ షీట్లు కలిగిన వారిని సంబంధిత పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక తేదీ మార్పు

## - జిల్లా కలెక్టర్



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** ఈ నెల 14 వ తేది సోమ వారం జిల్లా కేంద్రం లో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 15 వ తేదీ మంగళ వారం నకు మార్పు చేయడమైనదని, సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారులు ఈ మార్పు ను గమనించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



**- జిల్లా ఎస్పీ:** 14 వ తేదీ సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మంగళవారం 15 వ తేదీ కి మార్చబడింది. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలను తెలియజేయడానికి మంగళవారం 15 వ తేదీ ఉదయం 10:30 గంటలకు చిత్తూరు పోలీస్ ఆఫీస్ ( ఓల్డ్ డిపిఓ) కు రావాలని చిత్తూరు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన మద్యం దరఖాస్తుల టెండరుదారుల ఎంపిక

## - అర్బన్ ఎక్సైజ్ సీఐ శ్రీహరి రెడ్డి



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** ఈనెల సోమవారం 14వ తేదీన చిత్తూరు నగరంలోని సంతపేట ఆర్ఆర్ గార్డెన్లో నూతన మద్యం దరఖాస్తుల టెండర్దారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎక్సైజ్ సీఐ శ్రీహరి రెడ్డి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆయన మీడియా కు వెల్లడిస్తూ అర్బన్ పరిధిలో ఇప్పటి వరకు 22 దుకాణాలకు 569 దరఖాస్తులు వచ్చిందన్నారు. ఇందులో చిత్తూరు మున్సిపాలిటీకి 14 దుకాణాలకు గాను 353, గుడిపాల రెండు దుకాణాలకు 68, జీడి నెల్లూరు 4 దుకాణాలకు గాను 75, పెనుమూరు 2 దుకాణాలకు గాను 63 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు టెండర్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రారంభం అవుతుందన్నారు.

# వైభవంగా దసరా ఉత్సవాలు

## - పుర వీధుల్లో అమ్మవారి ఊరేగింపు



**బి.కొత్తకోట, సూర్యవాస్తవం:** తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట నగర పంచాయతీలో దసరా శరన్నవరాత్రుల పండుగ వైభవోపేతంగా నిర్వహించారు. బి. కొత్తకోట పురవీధుల్లో అమ్మవారు ఊరేగింపు కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలు. ఆదివారం ఉదయం బి. కొత్తకోట లో దసరా మహోత్సవాల్లో భాగంగా గత తొమ్మిది రోజులుగా దుర్గామాత ప్రతిరోజు రోజుకు ఒక దేవత మూర్తి అవతారంతో ప్రత్యేక అలంకరణ లో భక్తులను దర్శనమిస్తూ ప్రతిరోజు పూజలు అందుకుంది. ఉదయం దుర్గామాత అమ్మవారు విగ్రహానికి స్థానిక వందలాది భక్తులు ప్రత్యేక పుష్పాలకరణతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా నగరంలోని మహిళా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉపవాస దీక్షతో అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుకు సిద్ధం చేసి ప్రత్యేక అలంకరణ చేసి బి. కొత్తకోట పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. ఊరేగింపులో ప్రత్యేక వైద్య బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలుతో నగర పంచాయతీ మారుమ్రోగింది.

# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే




**చిత్తూరు, సూర్యా వాస్తవం:** ప్రయాణికుల సౌకర్యార్థం చిత్తూరు ఆర్టీసి రెండవ డిపోలో రెండు నూతన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్. కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్, ఆర్టీసి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ ఆలయంలో ఘనంగా ఉత్సవాలు



**బంగారుపాలెం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం హరిజనవాడ నందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం 10వ రోజు మారెమ్మ అమ్మవారికి అలంకరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా వల్లెమ్మ, రంగయ్య, శారదమ్మ, దామోదరం, కుమారి వీరు అమ్మవారికి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. శనివారం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శన భాగ్యం చేసుకొని మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు మహిళలు పురుషులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత జిల్లాలో వైసీపీకి నేతల కరువు




**కడప-సూర్య వాస్తవం:** కడప జిల్లా అంటేనే వైసీపీ అధినేత సొంత జిల్లా. దాని పేరే వైఎస్సార్ కడప జిల్లాలో అలాంటి కడప జిల్లాలో వైసీపీ ఆపసోపాలు పడుతుంది. సరైన నాయకత్వం జిల్లాలో కొరవడింది. దీంతో అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ కుటుంబానికి ఆ జిల్లా దూరమవుతున్నట్లే కనపడుతుంది. నాయకత్వ లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అధికారం ఉన్నప్పుడు అందరూ నాయకులే. కానీ రాష్ట్రంలో అధికారం లేనప్పుడు మాత్రం ఎవరూ పార్టీని పట్టించుకోవడం లేదు. పార్టీకి పెద్ద దిక్కు అనేది లేకుండా పోయింది. దీంతో వైసీపీ క్యాడర్ కకావికలమవుతుంది. ఉన్న ద్వితీయ శ్రేణి నేతలు కూడా పార్టీని వీడి వెళ్లిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.గత అసెంబ్లీ ఎన్నికల్లోనే కడప జిల్లాలో వైసీపీ దారుణమైన ఫలితాలను చూసింది. 2019 ఎన్నికల్లో పది స్థానాలకు గాను పదింటిని గెలుచుకున్న వైసీపీ 2024 ఎన్నికల్లో మాత్రం మూడు స్థానా?లకే పరిమితమయింది. ఇది చాలదూ వైఎస్ జగన్ సొంత జిల్లా కడపలో వైసీపీ పతనమయిందనడానికి ఉదాహరణ. తర్వాత జడ్.పి. ఛైర్మన్ పదవి పోకుండా ఎలాగోలా కాపాడుకోగలిగారు. అదీ వైఎస్ జగన్ ఇన్ వాల్వ్ అయి వారితో సమావేశమయి కొంత భరోసా ఇవ్వడంతో జడ్పీ ఛైర్మన్ పదవి కోల్పోలేదు. అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలున్నారు. ఇప్పుడు సిట్టింగ్ పార్లమెంటు సభ్యుడిగా వైఎస్ అవినాష్ రెడ్డి ఉన్నారు. అయినా ఎవరూ పార్టీని పట్టించుకోవడం లేదునియోజకవర్గంలో నేతలు పట్టించుకోక పోవడంతో పార్టీని వదలి ద్వితీయ శ్రేణి నేతలు వదలి వెళ్లిపోతున్నారు. టీడీపీ క్షేత్రస్థాయిలో బలం పుంజుకునే దిశగా అడుగులు వేస్తుంది. జగన్ కూడా బెంగళూరు – తాడేపల్లి మధ్య చక్కర్లు కొడుతుండటంతో ఇక నేతలు కూడా పట్టించుకోవడంలేదు. జమ్మలమడుగు వంటి పట్టున్న నియోజకవర్గంలోనూ పూర్తిగా పార్టీని ఇన్ ఛార్జి సుధీర్ రెడ్డి వదిలేశారు. అయన నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. దీంతో అక్కడ క్యాడర్ కూడా అయోమయంలోనే ఉంది. అక్కడ రామసుబ్బారెడ్డికి పార్టీ బాధ్యతలను అప్పగించాలని వైసీపీ అధినాయకత్వం భావిస్తుంది. అయితే దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదుఇక కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో మున్సిపల్ కౌన్సిలర్లు వైసీపీ నుంచి వెళ్లిపోయారు. టీడీపీ ఖాతాలోకి కమలాపురం మున్సిపాలిటీ దాదాపుగా వెళ్లిపోయింది. ఛైర్మన్ తో పాటు వైసీపీకి చెందిన కౌన్సిలర్లు టీడీపీలో చేరిపోయారు. జగన్ మేనమామ కమలాపురం నియోజకవర్గానికి మొన్నటివరకూ ప్రాతినిధ్యం వహించారు. వైసీపీ బలం ఎనిమిదికి పడిపోవడంతో అక్కడ వైసీపీ వీక్ అయింది. కౌన్సిలర్లు వెళ్లిపోతున్నా అక్కడ పట్టించుకునేందుకు ఎవరూ లేరు. ఏ నేత ప్రయత్నించకపోవడం పార్టీ పరిస్థితికి అద్దం పడుతుంది. ఇలా కడప జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో అదే పరిస్థితి నెలకొంది. మరి జగన్ రంగంలోకి దిగుతారా? లేదా? అన్నది చూడాలి.

# భారత వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

- చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- జిల్లా కేంద్రంలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356
- అధికారులు ప్రధాన కార్యస్థానాలలో ఉంటూ అప్రమత్తంగా ఉండండి : జిల్లా కలెక్టర్




**చిత్తూరు, సూర్యా వాస్తవం:** భారత వాతావరణ శాఖ వారి హెచ్చరికలు నేపథ్యం లోఈ నెల 14 నుండి 16 వరకు రాయలసీమ జిల్లా ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులందరూ ప్రధాన కార్య స్థానాలలో ఉంటూ అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా లో ఈనెల 14 నుండి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ రెండు షిఫ్టులలో సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 అని తెలిపారు. జిల్లా అధికారుల నుండి మండల స్థాయిఅధికారుల వరకుఅందరూ అప్రమత్తం గా ఉండాలని అధికారులందరూ వారి వారి ప్రధాన కార్య స్థానంలో అందుబాటు లో ఉండాలని ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# గంటా మోహన్ సస్పెండ్‌ని ఉపసంహరించుకోవాలి




**చిత్తూరు– సూర్యా వాస్తవం:** చిత్తూరు నగరంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకుల ముఖ్యుల సమావేశం ఆదివారం ఎస్‌టియు కార్యాలయంలో కె .రమాదేవి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ ఎలాంటి కారణం లేకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం, వారి సంక్షేమ కోసం నిక్కచ్చిగా జిల్లా విద్యాధికారి డిఇఓ ని నిలదీసినందుకు కక్ష పెట్టుకుని గంటా మోహన్ ని సస్పెండ్ చేయడాన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. డిఇఓ గంటా మోహన్ సస్పెండ్‌ను బేషరతుగా ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాలతో దశల వారీగా డీఈఓ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమము చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. జిల్లా విద్యాధికారి డిఇఓ దేవరాజు వద్దకు సమస్యల పైన అర్జీ రూపంలో తీసుకెళ్తే సరైన సమాధానం చెప్పడం లేదని, అతని యొక్క తీరు సరిలేదని వాపోయారు, ఉపాధ్యాయుల సమస్యలను డి ఇ ఓ దృష్టికి తీసుకొని పోకూడదా? సమస్యల పైన డిఇఓ ని ప్రశ్నించకూడదా ? నిలదీయకూడదా ? ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా ? అని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి పద్ధతులు మానుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాల ద్వారా సమాధానం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఒక మెజిస్ట్రేట్ గా జోక్యం చేసుకొని నిజాయితీ కలిగిన, నిబద్ధత కలిగిన గంటా మోహన్ చరిత్రను, ప్రవర్తనను పరిశీలించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమస్యల పైన నిజాయితీగా ప్రశ్నిస్తున్న గంటా మోహన్ అక్రమ సస్పెన్షన్ ను ఉపసంహరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ గౌరవ సలహాదారు కే.మణి, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కె .రమాదేవి, ఏ.పీ మెడికల్ యూనియన్ నాయకులు దామోదరం, మణికంఠ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినాయక, ఈశ్వరన్, ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ మురళి, సివిల్ సప్లై హమాలి నాయకులు కృష్ణ, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు చాంద్ బాషా, ఆరుముగం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డేవిడ్, మునుస్వామి, జనరల్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కమలహాసన్, ఆం.ప్ర. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కే.విజయ గౌరీ, నగర అధ్యక్షులు బి.కుమారి, పి కవిత, లతారెడ్డి, పాల్గొన్నారు.

# వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలి


- కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు



చిత్తూరు, సూర్యా వాస్తవం: వాతావరణ శాఖ వారి హెచ్చరికలు నేపథ్యంలో ఈ నెల 14 నుండి 16 వరకు రాయలసీమ జిల్లా ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికలను నేపథ్యంలో జిల్లా లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, అలాగే సిపిఎం కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో వుండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఆదివారం చిత్తూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లో ఈనెల 14 నుండి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని జిల్లా అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ప్రజలు కూడా అందరూ అప్రమత్తంగా ఉండాలని అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రధానంగా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్నిముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్థాయిలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని లోతట్టు ప్రాంతాల ప్రజలను మరియు శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్నవారు పూరిగుడిసెల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. సచివాలయ సిబ్బంది కూడా వారి పరిధిలో అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించేలా భాధ్యత గా ఉండాలని ఆదేశించారు. చెరువులు, వాగులు, వంకలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ రెవిన్యూ అధికారులు గతంలో ముందస్తుగా తీసుకున్న చర్యలు లాగా ఈసారి కూడా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ముందుగానే జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం అభినందనీయమని తెలిపారు.

# మైదుకూరులో ఘనంగా విజయదశమి వేడుకలు


- సాంస్కృతిక కళా నృత్యాలతో అలరించిన కేరళ నృత్యాలు
- హంసరధ వాహనంపై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత
- దివ్య కాంతులతో పురవీధుల్లో ఊరేగింపు
- కామం, క్రోధం, లోభంపై విజయమే దసరా అంటూ బాణ సంచారాలతో దసరా ముగింపు




**మైదుకూరు, సూర్య వాస్తవం:** మహిషాసురుని చంపడానికి స్త్రీ శక్తి రూపమైన అమ్మవారు. శివుని శూలాన్ని, విష్ణు చక్రాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని, వరుణ దేవుని పాశాన్ని, ఆయుధాల శక్తిని పొంది దేవి నవరాత్రులలో అమ్మవారి ఉగ్రరూపం, మహిషాసుర మర్దిని రూపం, అదే విజయదశమి మైదుకూరులో దసరా వేడుకలు అమ్మవారి ఆలయం నందు పది రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు విజయదశమి నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత హంసరద వాహనంపై దర్శనమిస్తూ పురవీధులలో సాంస్కృతిక కార్యక్రమాలతో కేరళ డ్రమ్స్ నృత్యాలతో చెక్కభజన కోలాటం బాణ సంచారాలతో విద్యుత్ దీప కాంతులలో దేదీవ్యమనంగా శ్రీ వాసవి మాతకు భక్తులకు గొడుగుల దివ్యకాంతులతో ప్రజానీకానికి దర్శనమిస్తూ విజయదశమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మహిషాసురమర్ధిని దుర్గామాత పది అవతారాలతో పూజలు చేపట్టి ఆయుధాలకు శక్తిని పుంజుకుని కామ హెూదా లోబంతో ఉన్న మహిశాసురుని సంహరించి చెడుపై మంచిని గెలిపించిన విజయమే విజయదశమిని లోక సంరక్షణ అర్ధం పురాణ చరిత్ర కథలు ఈ విధంగా చెప్పబడుతున్నాయని దసరా పండుగ అంటే దేవీ నవరాత్రులే ముందుగా గుర్తుకొస్తాయి. దసరా పండుగకు ఎక్కువమంది గుర్తు తెచ్చుకునే పురాణ కథకూడా మహిషాసుర మర్దిని కథే. మహిషాసురుడు ఒక భయంకరమైన రాక్షసుడు. దేవతలతోనే యుద్ధం చేసి వాళ్లను ఓడించి స్వర్గలోకంలో ఇంద్రుడి పదవిని చేపడతాడు మహిషాసురుడు. ఆ తర్వాతఅతను ఈ విశ్వాన్నంతటినీ తన గుప్పిట్లో పెట్టుకోవాలని ప్రయత్నిస్తుంటాడు. మహిషాసురుడి బాధ నుంచి లోకాన్ని కాపాడాల్సిన అవసరాన్ని ఇంద్రుడు త్రిమూర్తులతో చెప్పుకుంటాడు. అప్పుడు ఆ త్రిమూర్తులకు వచ్చిన కోపమే ఒక ప్రకాశవంతమైన శక్తిగా మారుతుంది. ఆ శక్తి ఒక స్త్రీ రూపమై జన్మిస్తుంది. త్రిమూర్తులలో ఒకరైన శివుని శక్తి ముఖంగా, విష్ణువు శక్తి భుజాలు, చేతులుగా, బ్రహ్మశక్తి పాదాలుగా ఆ స్త్రీ మహిషాసురుడిని చంపే శక్తి అవుతుంది. శివుడు శూలాన్ని, విష్ణువుచక్రాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని, వరుణ దేవుడు పాశాన్ని ఇలా ఒక్కొక్క దేవుడు ఒక్కో ఆయుధాన్ని అందించి మహిషాసుర మర్దినీ దేవిని యుద్ధానికి పంపిస్తారు. ఆ యుద్ధంలోమహిషాసురుడితో భీకరమైన పోరు జరిపి అతడిని చంపేస్తుంది. చెడుపై మహిషాసురమర్దిని సాధించిన ఈ విజయానికి గుర్తుగానే ఆశ్వయుజ మాసంలో వచ్చే దశమి రోజున (అక్టోబర్ 12) దసరా పండుగ జరుపుకుంటారు. దేవీ నవరాత్రుల్లో అమ్మవారి ఉగ్రరూపం 'మహిషాసుర మర్దిని' రూపమే. మహిషాసురుడిని చంపిన మహిషాసుర మర్దినీ దేవీని దసరా రోజున పూజిస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. అమ్మవారిని మొక్కుతూ 'అయిగిరి నందిని' స్తోత్రం చదివితే కొత్త శక్తి వస్తుందని నమ్ముతారు. కేవలం దసరా పండుగ రోజనే కాకుండా, మామూలు రోజుల్లోనైనా జీవితంలో ఏదైనా నిరాశ కలిగినా, అనుకున్నపని చెయ్యలేక పోతున్నా అమ్మవారిని తలచుకొని, ఈ స్తోత్రం చదివితే కొత్త శక్తినిపొందొచ్చని చాలామంది నమ్ముతారు. దేవీ నవరాత్రులలో అత్యుగ్ర రూపము మహిషాసుర మర్ధినీ దేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్ధినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసినది. సింహ వాహనమును అధీష్ఠించి ఆయుధములను ధరించిన అమ్మ సకల దేవతల అంశలతో మహాశక్తి రూపములో దర్శన మిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడను సంహరించిన అమ్మను మహిషాసుర మర్ధినీ దేవిగా పూజిస్తే శత్రు భయములు తొలగిపోయి సకల విజయములు కలుగుతాయి. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితము లభిస్తుంది. కామం, క్రోధం, లోభం అనేవి మూడు నరకద్వారాలు. అవి ఆత్మ వినాశకాలు. కాబట్టి బుద్ధిమంతుడైన ప్రతిమనుషుడు వాటిని త్యజించాలి' అని భగవద్గీతలో కృష్ణుడు అర్జునుడికి హితబోధ చేశాడు. ఈ ఒక్క వాక్యంలోనే అసలైన దసరా పండుగ ఉంది. చెడుపై మంచి విజయం సాధించే శుభసందర్భమే దసరా. దసరా పండుగను దశకంతుడైన రావణుణ్ణి సంహరించాలని చేసుకుంటారు. ఆ దశ కంఠాలు మానవుల్లోని దుర్గుణాలకు ప్రతీకలు. ప్రతి మనిషిలోనూ బహిరంగంగా.. అంతర్గతంగా ఉండే లక్షణాలను గుర్తించి వాటిని ఎంత వరకూ అణిచివేయగలుగుతాడో అంత విజయం సాధించినట్లు. ప్రతి మనిషి పుట్టుకతో మంచి వాడు కాదు చెడ్డవాడు కాదు. పెరిగే క్రమంలో చేసుకునే అలవాట్ల, అభిరుచులు, మానసిక స్థితుల కారణంగా మారిపోతూంటారు. ఈ క్రమంలో వారు చేసే పనులు పక్క వారినే కాదు కుటుంబసభ్యులనూ బాధపెడుతూ ఉంటాయి. ఇది మంచి.ఇది చెడు అని చెప్పే వారు ఎవరూ ఉండరు. ఎవరికి వారు తెలుసుకోవాల్సిందే. అలా తెలుసుకుని తమను తాము మార్చుకునే పోరాటం చేయడమే చెడుపై చేస్తున్న యుద్ధం. అలాంటి అవలక్షణాలపై విజయం సాధించడమే అసలైన దసరా తాత్కాలికమైన సుఖాలు నిజమైన సంతృప్తిని ఎన్నటికీ ఇవ్వలేవు. తాత్కలిక ఆనందాన్ని కలిగించుకోవడం కోసం మిగతా జీవితాన్ని నరకం చేసుకుంటారు. అలాంటి ఆలోచనలే మనలోని అసలు రావణుడు. ఎప్పుడైతే అన్నీ ఆలోచించి కామం, క్రోధం, లోభం విషయాల్లో మనపై మనం విజయం సాధిస్తే అప్పుడే జీవితాల్లోకి అసలైన దసరా వస్తుంది. వీటిని ఎలా అదుపు చేసుకోవాలన్న దానికి ప్రత్యేకమైన పారామీటర్స్ ఉండవు. మానసికంగా బలంగా ఉంటే చాలు. ఆ శక్తి దుర్గమ్మ ఇస్తుందన్న ధైర్యంతో ముందుకు కదలండి. అసలైన దసరా విజయదశమి జరుపుకోవడం జరుగుతుంది.

# కనుల పండువగా శమీ దర్శన ఉత్సవం




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** దేశ వ్యాప్తంగా దసరా ఉత్సవాల నిర్వహణలో రెండవ మైసూర్ గా ప్రసిద్ధి నెక్కిన ప్రొద్దుటూరు పట్టణంలో శనివారం విజయదశమి పర్వదినం నాడు విజయలక్ష్మి అలంకరణతో దసరా ఉత్సవాలు ముగిశాయి. కన్నుల పండువగా శమీ దర్శన ఉత్సవం పట్టణంలోని పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితా దేవి రతనాల వేంకటేశ్వరస్వామి (అన్నా చెల్లెలు) ఆలయం, శాస్త్రి నగర్ లోని రుణ విమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయం, సాయినాథాలయం, పెన్నా నది తీరాన వున్న అమృతేశ్వరాలయం, సూపర్ బజార్ లోని చౌడేశ్వరి ఆలయం, వినాయక నగర్ లోని రామలింగ చౌడేశ్వరి ఆలయం తదితర ఆలయాలలో ప్రత్యేకంగా అమ్మవార్లకు విజయలక్ష్మి అలంకరణ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి ఆయా ఆలయాల నుండి కొర్రపాడు రోడ్డులో శమీ దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, డ్రమ్స్, కోయ నృత్యాలు, సినీ హీరో డూప్ లతో సినీ గేయాలకు నృత్యాలు, బాణ సంచా పేలుస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఉత్సవ కమిటీ వారు ఈ శమీ దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించుకొని తమను, తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. **శివపార్వతుల అలంకరణ తో అమృతేశ్వరాలయం కమిటీ:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్య మహాముని చే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వరాలయంలో శివపార్వతుల అలంకరణ నిర్వహించి శమీ దర్శనం యధావిధిగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించుకొని తమను, తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. **రామేశ్వరం లోనే రామలింగేశ్వర స్వామి ఆలయ శమీ దర్శనం:** పట్టణంలోని పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీ రామచంద్రమూర్తి చే ప్రతిష్ఠితమైన రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయం వారు విజయలక్ష్మి అలంకరణతో ఆలయం నుండి రామేశ్వరం లోని సాయిబాబా ఆలయం వరకు శమీ దర్శనం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించుకొని తమను, తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. **ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బాణ సంచా పేలుళ్లు:** ఈ సందర్భంగా పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం ఎదురుగా బాణ సంచా పేలుళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ఘనంగా ముగిసిన దసరా నవరాత్రి వేడుకలు



**దువ్వూరు, సూర్య వాస్తవం:** దసరా శరన్నవ రాత్రులు చివరి రోజైన శనివారం అమ్మవారి ఊరేగింపు, ప్రధాన రహదారి, పురవీధులల్లో కొనసాగింది. దువ్వూరులోని మరకత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి విజయలక్ష్మి దేవిగా ఊరేగింపు చేశారు. మండల కేంద్రమైన దువ్వూరులో దసరా వేడుకలను తొమ్మిది రోజుల పాటు నిర్వహించి, దేవీ శరన్నవరాత్రోత్సవాలు భాగంగా దువ్వూరులో శనివారం రాత్రి ఘనంగా ముగిసాయి. దేవీ నవరాత్రి వేడుకల ముగింపు 9వ రోజున అమ్మవారికి మహార్నవి పూజలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. దువ్వూరు అమ్మవారి శాలలో అమ్మవారికి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, అర్చనలు, పారాయణాలు చేపట్టారు. అమ్మవారికి ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తిశర్మ పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అరవేటి సుబ్బారావు తెలిపారు. తెనాలి డ్రమ్స్, డీజే, తెలుగు డూప్ హీరోస్ యువకులకు ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు, ప్రజలు అలాగే ఆదివారం ఉదయం వసంతోత్సవం నిర్వహించి, దేవుని దువ్వూరు గ్రామంలో పురవీధుల్లో ఆర్యవైశ్యుల ఇంటింటి వద్ద కు వెళ్ళి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యులు అందరూ వివిధ రకాల రంగులు చల్లుకుంటూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు. భక్తులందరికీ ఆర్యవైశ్య సభ్యులు వారి ఇంటి దగ్గరికి వెళ్ళినప్పుడు వారి యొక్క శక్తి కి తగ్గట్టుగా పానియాలు, చల్లని మజ్జిగ, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దువ్వూరు ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్, ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎగ్జిబిషన్‌లో అధిక ధరలకు విక్రయించే వారితో ఎమ్మెల్యే ప్రమాణం చేయిస్తారా.?

- మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఎగ్జిబిషన్ లో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న ఎగ్జిబిషన్ గుత్తేదారులతో కూడా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రమాణం చేయించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వసంతపేట లోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రిజిస్టర్ ఆఫీసు, ఆర్టీఓ ఆఫీసు, మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో అవినీతి చేయమని ప్రమాణం చేయించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అతని వర్గీయులైన ఎగ్జిబిషన్ గుత్తేదారులతో కూడా ప్రమాణం చేయించాలని వివరించారు. మున్సిపల్ గెజిట్ ప్రకారం ఎగ్జిబిషన్ లో ఎంట్రీ టికెట్ 25, 15 వుండగా 100, 59, జెయింట్ వీల్ వంటి సాధనాలు ధరలు కూడా గెజిట్ ప్రకారం 40 నుంచి 80 రూపాయలు వసూలు చేయాల్సి వుండగా అలా కాకుండా 150 రూపాయల వరకు విక్రయించారని వివరించారు. దసరా రోజు దాదాపు 2 కోట్ల రూపాయలు, ఆదివారం దాదాపు 1.5 కోట్ల రూపాయలు, వెరసి మొత్తంగా 5 కోట్ల రూపాయల వరకు అదనంగా గెజిట్ ను బేఖాతరు చేసి గుత్తేదారులు సొమ్ము చేసుకున్నారన్నారు. ఇదంతా ఎమ్మెల్యే తనయుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కనుసన్నల్లో జరిగిందని ఆరోపించారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదన్నారు. ఈ చర్యకు ఎమ్మెల్యే కు గాని, అతని తనయునికి గాని సంబంధం లేని పక్షంలో అధికంగా ప్రజల నుండి వసూలు చేసిన మొత్తం మున్సిపాలిటీలో చెల్లించాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రమాణాలు చేయించడం మానుకోవాలని సూచించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను ఇబ్బందులకు గురి చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోటూరు వెంకటేష్, జంగమయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదంలో రైతులు



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు పట్టణ పరిధిలోని బద్వేల్ రోడ్డు 220కేవీ. సబ్ స్టేషన్ ఎదురుగా సోద్దల కృష్ణయ్య,సొద్దల నాగయ్య, సోద్ధల రమేష్ పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగి వైర్లు పూర్తి తక్కువ ఎత్తులో ఉండడంతో ట్రాక్టర్లతో సేద్యం చేసుకోవాలంటే కూడా చాలా కష్టంగా ఉందని ఈ విషయమై మైదుకూరు పట్టణ విద్యుత్ ఏ ఈ.రాంబద్రయ్య గారికి సంవత్సరం క్రితం వినతిపత్ర రూపంలో తెలియజేసిన పరిష్కరించకపోవడం చాలా దారుణమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. సమస్య పరిష్కారం కాలేదని రైతులు రైతు నాయకులకు తెలియజేయడంతో రమణ ఈరోజు మైదుకూరు పట్టణ రైతు సేవా సమితి కార్యదర్శి కే రామ్మోహన్ తో కలిసి సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించిన రమణ రైతులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ సమస్య పరిష్కరించినందుకు నిరసనగా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు విద్యుత్ కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవి.రమణ, రామ్మోహన్ తో పాటు రైతుల సోద్ధల కృష్ణయ్య ,నాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారు ఊరేగింపు



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** దసరా పండగను పురస్కరించుకొని అమ్మవారి శరన్నవ నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అలంకారాలతో భక్తులకు ప్రతిరోజు దర్శనమిస్తుంది. విజయదశమి సందర్భంగా శనివారం భక్తులకు విజయదుర్గ అలంకారంలో భక్తులకు సర్వమంగళ దేవి దర్శనం ఇచ్చింది. విజయదశమి రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. మధ్యాహ్నవేళలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో అమ్మవారు సింహరథం పైన ఊరేగింపు చేశారు. అమ్మవారి ఊరేగింపులో కోలాటాలు, చెక్కభజన, డీజే నృత్య ప్రదర్శనలు చేశారు. ప్రధాన అర్చకుడు హరి శర్మ భక్తుల తీర్థ ప్రసాదాలు ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## వెండి త్రిశూలం వితరణ



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** మండలంలోని విశ్వ భారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విజయదశమి సందర్భంగా దిన్నెపాడు పంచాయతీ పర్వతరెడ్డిగారి పల్లె కు చెందిన రాయవరపు సుదర్శన్ బాబు, నాగజ్యోతి దంపతులు ఆదివారం అమ్మవారికి 45 వేలు విలువ గల త్రిశూలాన్నీ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ హరి స్వామి, ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి, భుదేవమ్మ లకు అందచేశారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి సర్వమంగళ దేవి నకు వెండి త్రిశూలాన్ని వితరణగా అందించాలని మొక్కుబడును తీర్చుకున్నట్లు దాతలు సుదర్శన్ బాబు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొండూరు రఘునాథ రాజు, సూర్యుడు నాయక్,భక్తులు పాల్గొన్నారు.

## దేవర ఎద్దు మాలిగ నిర్మాణానికి విరాళం



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీలోని కొక్కంటి వాండ్లపల్లిలో వెలసిన దేవర ఎద్దు ఆలయ కమిటీ సభ్యులు మోడి వెంకటరమణ మద్దుల సహదేవకు దప్పేపల్లి పంచాయతీలోని వీరారెడ్డి గారి పల్లెకు చెందిన మద్దుల రామచంద్రయ్య ఆదివారం 5075 నగదు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవరయొద్దు ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయం అందించినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయభాస్కర్, బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణ, ముత్తయ్య, కృష్ణయ్య ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు సంబరాలు



**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** పుట్టినరోజు సందర్భంగా ప్రేమాలయ వృద్ధాశ్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ ఆధ్వర్యంలో భారీ కేకు కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీ నజీమ్ ఉద్దీన్, కడప నగర ఉపాధ్యశులు కొండ సుబ్బయ్య,రఫీ కాన్, అప్సర్ అలీ ఖాన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహ్మాన్, షేక్ ఫయాజ్, ఐటిడిపీ నగర అధ్యక్షులు డాక్టర్ వరకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు రామలచుమ్మ, జిల్లా మహిళా అధికార ప్రతినిధి కటారి స్వర్ణలత, చీకటి చార్లెస్, రాయల్ కరిముల్లా, బుల్లెట్ భాష, అబ్దుల్ ఖాదర్, నూర్ భాషా, గోర్ల శ్రీనివాసులు, బసి రెడ్డి రమణారెడ్డి, పాల్గొన్నారు.

## పల్లె పండుగను జయప్రదం చేయండి

**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** నేడు మండలంలోని పందిళ్ళపల్లి కుర్నూతల కస్తూరి రాజు గారి పల్లి లక్కిరెడ్డిపల్లి గ్రామాలలో జరగబోవు పల్లె పండుగ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొంటున్నట్లు ఏవో గురు ప్రసాద్ తెలిపారు. గ్రామాలలో జరుగు పల్లె పండుగ కార్యక్రమం నుంచి మధ్యాహ్నం 2:30 గంటలకు జరగబోవు మండల సర్వసభ్య సమావేశానికి మంత్రి హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయాలని ఆయన తెలియజేశారు.

## నూతన వంతెనకు భూమి పూజ

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, సూర్య వాస్తవం:** కనేకల్లు - కలేకుర్తి మధ్య వేదవతి నది గుండా నూతన బ్రిడ్జి నిర్మాణానికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే 40 కోట్ల రూపాయల నిధులు న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ( ఎన్ డి బి) ద్వారా ప్రతిపాదించామని, అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లలేదని విమర్శించారు.ఇప్పటి పరిస్థితుల ప్రకారం ఆ ప్రాజెక్టు ఖర్చు 48 కోట్ల రూపాయలుగా పెరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మరియు ఆర్థిక శాఖ మంత్రి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి ఈ ప్రాజెక్టును సానుకూలంగా స్వీకరించినట్టు చెప్పారు. బ్రిడ్జి నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో పూర్తి చేయడమే లక్ష్యమని, ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం కలిగేలా చేసే బాధ్యతను తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే కాలవ జన్మదిన వేడుకలను మండల తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులతో కలిసి తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుకున్నారు. ఈ కార్యక్రమంలో కలేకుర్తి లాలెప్ప సుదర్శన్ ఆనంద రాజులు వేలూరు మరియప్ప బీటి రమేష్ మిల్ చంద్రశేఖర్ గుప్తా చాంద్ భాషా నాగభూషణం ఎల్ఐసి గోపాల్ అనిల్ వెంకటేశులు చౌదరి అధికారులు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలువ జన్మదిన వేడుకలు

**- పార్టీలకు అతీతంగా కాలువ శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు**



**రాయదుర్గం, సూర్య వాస్తవం:** రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి దసరా పండుగ సందర్భంలో కాలు శ్రీనివాసులకు జన్మదిన వేడుకలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు పవిత్రమైన దసరా మాసంలో తమ నాయకుడు జన్మదిన వేడుకలు నిర్వహించి, కాల్వ శ్రీనివాసులు అభిమానులు మధ్య భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గం లో రైతులు ప్రజలు అధికారులు పాత్రికేయులు దసరా మాసన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజలు వర్షాలు పడి సుభిక్షంగా ఉండాలని దుర్గామాతని ఏడుకొండలు ఆయన తెలిపారు.

## సేవా దృక్పథంతో వైద్యం అందించండి

**- రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు**





**రాయదుర్గం, సూర్య వాస్తవం:** రాయదుర్గం పట్టణంలోని అటకేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాయదుర్గం నియోజకవర్గం లోని ఆర్ఎంపి అసోసియేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు ఆర్ఎంపీ డాక్టర్లు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని ఆర్ఎంపీలకు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం నియోజకవర్గం లో ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలు ఏమి ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆయన ఆర్ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఇకపై అధికారులు కక్ష సాధింపు, వేధింపులకు పాల్పడకుండా చూసుకొనే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం నాపై ఉందని ఆయన అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమ వదిక పనిచేయాలని ఆర్ఎంపీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్ఎంపి లా యూనియన్ తరపున సర్టిఫికెట్లు యూనియన్ జిల్లా లీడర్లు ఆర్ఎంపీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## తరిమెల ముత్యాలమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**సింగనమల, సూర్య వాస్తవం:** సింగనమల మండలం తరిమెల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ తరిమెల ముత్యాలమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి రోజున ఘనంగా నిర్వహించడానికి తరిమెల గ్రామ భక్తాదులు మరియు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శనానికై వచ్చిన వారిలో హైకోర్టు జడ్జి కంచిరెడ్డి సురేష్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే తరిమెల గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల వారు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.



## వాల్మీకి జయంతి వేడుకలకు సహకరించాలి






**రాయదుర్గం, సూర్య వాస్తవం:** ప్రభుత్వ లాంఛనాలతో ఈ నెల 17 న రాష్ట్రమంతటా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జరుపుకొనున్నారని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప కమిటీ సమావేశంలో తన అభిప్రాయం తెలిపారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయం వద్ద ఉన్న వాల్మీకి నూతన కళ్యాణ మండపంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, పై తోట రఘు, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు మురళి, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, గోనబావి శ్రీనివాసులు, గంగాధర, పై తోట ముత్తయ్య తదితరులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను జరుపుకోవాల్సిన విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సమావేశంలో సభ్యులతో చర్చిస్తూ ఈనెల 17న మహాశివుత్సవాలు సాధారణంగా జరుపు కుందామన్నారు. నవంబర్ మాసం మొదటి వారంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవంతో పాటు జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామని సభ్యుల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నారు. కళ్యాణ మండపంలో పునరుద్ధరణ పనులు మరో 15 రోజుల్లో పూర్తికానున్నాయని అందులోనూ కార్తీకమాసం కావడం మంచి రోజులున్నాయాని అప్పుడే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొని కళ్యాణ మండపం ప్రారంభించుకుందామని పలువురు సభ్యులు సమావేశంలో తెలపడంతో అందరూ ఏకాభిప్రాయాంతో నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 17 న వాల్మీకి కళ్యాణ మండపంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి అనంతరం బైక్ ర్యాలీగా వెళ్లి శాంతినగర్ లోని చంద్రబాబు నాయుడు పార్కులో వెలిసిన భక్తకన్నప్ప విగ్రహానికి పూజలు నిర్వహించి వివిధ ప్రాంతాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి సర్కిల్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ చేరుకొని మహర్షికి పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి తిరిగి బైక్ ర్యాలీ వాల్మీకి కళ్యాణ మండపం కు చేరుకునేలా కమిటీ సభ్యులు తీర్మానించారు. ఈ నేపథ్యంలో సభ్యుల అభిప్రాయం మేరకు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కలిసి సమావేశంలో చర్చించిన సమాచారాన్ని తెలియజేయాలని అధ్యక్షుల దృష్టికి తెచ్చారు. అనంతరం రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవను వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి ఉపాధ్యక్షులు ఇతర సభ్యులతో కలిసి ఎమ్మెల్యే నివాసంకు చేరుకుని సమావేశంలో చర్చించి తీసుకున్న ఏకాభిప్రాయ నిర్ణయంను ఆయన దృష్టికి వాల్మీకి సంక్షేమ సేవా సంస్థ అధ్యక్షులు తీసుకెళ్లారు. అనంతరం వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనుల విషయాలను వివరించి వాటర్ పైపు డైవర్ట్ చేయు విషయమై చర్చించి కళ్యాణ మండపం పురోగతికి ఎంపీ నిధులు కేటాయించేలా సహకరించి స్థానిక ఎమ్మెల్యేగా ఆర్థికపరంగా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం అందజేస్తూ ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశానికి ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, రాయుడు, సభ్యులు అజయ్ టైలర్ రఘు, సిద్ధలింగప్ప, రాముడు, చంద్ర, ఎలక్ట్రిషన్ సిద్ధప్ప, దేవేంద్ర తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ పాస్టర్ల దినోత్సవం

**హిందూపురం టౌన్, సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణం లోని సీ అండ్ ఐ జి మిషన్ కాంపౌండ్ చర్చిలో "పాస్టర్స్ అప్రిషియేషన్ డే " పాస్టర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిలోన్ అండ్ జనరల్ మిషన్ ( సి, ఐ,జి మిషన్ ) చైర్మన్ రెవరెండ్ కె.యమ్. త్యాగరాజు విశిష్ట అతిథులుగా మిషన్ సెక్రటరీ రివరండ్ బెంజమిన్ తిమోతి వైస్ చైర్మన్ రెవరెండ్ ఐజయ్య పాల్గొన్నారు. వక్తలు క్రైస్తవ విశ్వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ భగవంతుడు భూమి మీద ఆధ్యాత్మికతను పెంపొందించి ప్రజలందరిని సన్మార్గంలో ఉంచడాని కొరకు బోధకులను పాస్టర్లను నియమించినాడని వారు పరిశుద్ధ గ్రంధం బైబిల్ ను ఆధారంగా చేసుకుని బోధిస్తున్న మంచి వాక్యాలను పెడచెవిన పెట్టకుండా పాపాన్ని చెడు మార్గాన్ని విసర్జించి భక్తిశ్రద్ధలతో సన్మార్గంలో జీవిస్తూ దేవుని కృపకు పాత్రులు కావాలని బోధించారు. మన దేశ ఆర్థిక సామాజిక సాంకేతిక అభివృద్ధిలో క్రైస్తవ మిషనరీల పాత్రను గుర్తు చేస్తూ విద్య వైద్యం మౌలిక సదుపాయాలు సేవా రంగాలు తదితర రంగాలలో తమదైన ముద్ర వేశారని సామాజిక రుగ్మతల నిర్మూలనలో విశేష కృషి చేశారని అట్టి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో దాగివున్న దైవత్వాన్ని అనుసరించి, "నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము" అన్న ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి సమ సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలియజేశారు. తదుపరి విశ్వాసుల జీవితాలలో ఆధ్యాత్మికతను నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న పాస్టర్లకు సన్మానం జరిపి అభినందించినారు. ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ రెవరెండ్ స్టీఫెన్ రాజ్ సెక్రటరీ డాక్టర్ ఏ నాగేంద్ర కుమార్ జాయింట్ సెక్రటరీ సాల్మన్ రాజ్ డీకెన్ బోర్డు సభ్యులు దేవరాజ్ జార్జి బాబు సంఘ యూత్ కమిటీ సభ్యులు మహిళా సమాజం వారు సండే స్కూల్ పిల్లలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## నార్పలలో నీటికోసం రైతులు సిగపట్లు

**నార్పల, సూర్య వాస్తవం:** నార్పల మండలంలో హెచ్ హెల్చి నీటికోసం రైతులు నడిరేయి సిగపట్లు పట్టి వాగ్వివాదం చేసుకొని కాల్వలో అడ్డుకట్ట తొలగించడానికి పూనుకోవడం ఉద్రిక్తత వాతావరణ నెలకొంది. గతనెల23న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పెనకచెర్ల వద్దనున్న హెచ్ఎల్చి నీటిని విడదల చేశారు. పులివెందుల, తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ కు హెచ్ ఎల్ సి నీటిని వాటాల మేరకు పంపిణీ చేయడానికి ఇరిగేషన్ అధికారులు తుంపెర డిప్ కట్టవద్ద రెండు కాల్వలకు నీటిని వదులుతున్నారు. అవచ్చే నీరు నార్పల లోని 22 నుంచి 28 డిస్ట్రిబ్యూటర్ వరకు వదిలారు. చివరి డిస్ట్రిబ్యూటర్ అయిన 28వ డిస్ట్రిబ్యూటర్లకు వచ్చే నీరు సాగుచేసిన సాగు చేసిన పంటలకు నీటి తడులు అందించడం కోసం రైతులు కాల్వకు అడ్డుకట్ట వేసి నీటిని వాడుకుంటున్నారు. దీంతో దిగువ ప్రాంతంలోని వెంక టామ్ పల్లి రైతులకు నీరు రాలేదు. దీంతో 20 రోజులైనా తమకు నీటి చుక్కరలేదని రైతులతో శనివారం రాత్రి గొడవకు దిగారు. ఈవిషయం తెలుసుకున్న శింగనమల సిఐ స్థానిక ఎఎస్ఐ నాగరాజు, జమేదర్ దేవకుమార్, పోలీసులు అమర్, రాము, రాఘవేంద్ర, నారాయణ స్వామి సంఘటన స్థలం వద్దకు చేరుకొని రైతులను శాంతింప చేశారు. దీనికి తోడు కొందరు రాజకీయ నాయకులు రైతులు నీటికోసం అడిగితే తెరచాటుగా మద్దతు తెలపడంతో నీటి తగవులకు సిద్ధపడినట్లు తెలియవచ్చింది. అందువల్ల ప్రజాప్రతినిధులు, సాగునీటి అధికారులు స్పందించి నీటి వాటాల మేరకు నీటి పంపిణీ చేయాలని లేకుంటే నీటి తగవులు నివుర్ గప్పిన నిప్పులా ఉంది. తొందరగా చర్యలు తీసుకొని అందరి రైతులకు అనుగునంగా నీటి సర్ఫరా చేయాలని మండల రైతులు కోరుతున్నారు.



## రోడ్డుకి మరమ్మతులు చేయించిన టీడీపీ నాయకులు

**గుత్తి రూరల్, సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా,గుత్తి నుండి బళ్లారి కి వెళ్లే హైవే లొ గుత్తి పట్టణం గాంధీ సర్కిల్ సమీపంలో రోడ్డు గుంతల పడి రోడ్డు సరిగ్గా లేనందువలన ప్రయాణికులకు, గ్రామ ప్రజలు ఇబ్బంది కలగడంతో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ సూచనల మేరకు గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎం కె చౌదరి,చికెన్ సీన,లక్ష్మణ్ చౌదరి, రాజా, ప్రతాప్ గుత్తి నుండి బళ్లారికి వెళ్లే హైవే రోడ్డును పరిశీలించి, ప్రయాణికులకు ఇబ్బంది కలుగకూడదని గుంతలు పడిన రోడ్డును దగ్గరుండి జెసిబిల ద్వారా మరమ్మత్తులు చేయించారు.



## కోతి గుట్ట జమ్మి మాతకు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు

**- నవరాత్రుల్లో భజన భక్తితో దేవికు ప్రత్యేక పూజలు నిర్వహించిన కోతుగుట్టు వాసులు**



**రాయదుర్గం, సూర్య వాస్తవం:** రాయదుర్గం పట్టణంలోని కోతిగుట్ట ఏరియాలో గత తొమ్మిది రోజులు నవరాత్రి సమయంలో జమ్మి మాత సలహాదారులు సుధా మోహన్ హాజరత్ ట్రస్ట్ ప్రెసిడెంట్ కసందుల రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ రేకులకుంట ఆనందరెడ్డి, ట్రస్ట్ మెంబర్లు కురువ గంగాధర్, హాయ్ తు పల్లి రాఘవేంద్రరెడ్డి, కసందులు వెంకటేశులు తిప్పేస్వామి, హనుమంత వీరి ఆధ్వర్యంలో పవిత్రమైన నవరాత్రుల సమయంలో దేవి మాత ప్రతిరోజు జమ్మి చెట్టు దగ్గర భజనలు, ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమం తదితర భక్తిశ్రద్ధలతో కోతుగుట్టు వాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెమినీ ట్రస్ట్ ప్రెసిడెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ.. పవిత్రమైన దసరా మాసంలో ఎంతోమంది మహిళలు భక్తిశ్రద్ధలతో జమ్మి దేవి మాతను దర్శించుకోవడం, వారికి అన్ని విధాల సదుపాయాలు కల్పించడంతో పాటు, మహిళలకు ఎలాంటి అవాంఛనీయటలు సంఘటన జరగకుండా ట్రస్ట్ మెంబర్ల ద్వారా దేవి మాతను అలంకరించి. ఉదయం 3 గంటల నుండి మహిళలు పూజ నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు ట్రస్ట్ ద్వారా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కోతి గుట్ట ఏరియాలో జమ్మి దేవి కార్యక్రమం భక్తి వద్దలతో నిర్వహిస్తామని, ఆయన పేర్కొన్నారు. జమ్మి దేవి ఆలయ అభివృద్ధికి, కోతి గుట్ట వాసులు సహకరించడంతో వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవి మాత దర్శించుకున్న తర్వాత ఆదివారం ఉదయం భక్తాదులకు, ప్రజలకు, కోతి గుట్ట, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, బానేపల్లి కృష్ణారెడ్డి, పవన్ కుమార్, బజంత్రీ లోక నాథ్, మంజునాథ్ శెట్టి, అంగడి శ్రీనివాస్, భక్తాదులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.


## దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న గుంతకల్ ఎమ్మెల్యే



**పామిడి, సూర్య వాస్తవం:** దసరా పండుగను పురస్కరించుకొని శనివారం రోజు దేవరగట్టు లో శ్రీ మాల మల్లేశ్వర ఆలయంలో దర్శనం చేసుకున్న గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు సోదరులు దేవరగట్టు (ఆలయ) కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మరియు గుమ్మనూరు నారాయణస్వామి, సోదరుడు గుమ్మనూరు మదన్ విజయదశమి సందర్భంగా దర్శనం నిమిత్తం ప్రత్యేక పూజలు చేసుకోవడం జరిగింది. అనంతరం బన్నీ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని అలాగే విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషం ఉండాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీరప్ప, వీరనాగ, భీమప్ప చౌదరి, కుమార్ స్వామి. జెడ్పిటిసి లింగప్ప. లక్ష్మన్న, బాగాడి రాము, ఎంపీటీసీ మంజునాథ నాయక్, రామయ్య, సర్పంచ్ రామ్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఆలూరు గోవిందు, ముసనపల్లి సర్పంచ్ సోమ. ఆలూరు అన్నమయ్య, డీలర్ జయరాముడు, మరి స్వామి, ఆలూరు వీరేష్, ఎంకోబా, రామ్ నాయక్, నరేనికి సర్పంచ్ సోమ పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపులకు దేవుళ్ల పేర్లు లేకుండా ఉండాలి

**- విశ్వహిందూ పరిషత్ సభ్యులు**



**రాయదుర్గం, సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నూతన మద్యం పాలసీ కోసం ఎంతోమంది టెండర్లు ప్రక్రియను ప్రారంభించి రేపు షాపులను కేటాయించే ప్రక్రియ జరుగుతుండగా నూతన మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లు వాడుకో రాదని విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మధుగొండ మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మద్యం దుకాణాలను ప్రారంభించేందుకు రాష్ట్రంలో ఎన్నో మద్యం దుకాణాలు సోమవారంతో లాటరీ ద్వారా నిలబడే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే నూతన దుకాణాలకు దేవి దేవల పేర్లు వాడుకో రాదని... రాయదుర్గం విశ్వ హిందూ పరిషత్ ట్రస్ట్ నూతన మద్యం దుకాణాలు వచ్చే వారికి విజ్ఞప్తి చేశారు.

## మద్యం షాపుల లాటరీ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ - జాయింట్ కలెక్టర్



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** సోమవారం చిత్తూరు సంతపేట ఆర్ఆర్ గార్డెన్స్ లో జరుగునున్న మద్యం షాపుల ప్రక్రియను ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యా దరి, ఎక్సైజ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లాటరీ ప్రక్రియ చేపడతామని తెలిపారు.

## బ్యాడ్మింటన్‌లో గెలిచిన వారికి బహుమతులు



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** చిత్తూరు నగరంలో మెసానికల్ ఇండోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంటులో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్ గెలిచిన వారికి బహుమతులు అందజేసి మరెన్నో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి టోర్నమెంట్ లకి వెళ్ళాలని పిల్లలందరికీ ప్రోత్సాహం ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోచ్ మరియు సీనియర్ ఆటగాళ్ల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గంగమ్మ ఆలయ ఈవోగా శ్రీనివాసులు




**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** అనంతపురం గంగమ్మ జాతర ఆలయ ఈవో గా శ్రీనివాసులు ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో అల్లాడిపల్లి వీరభద్రాలయం ఈవోగా పని చేస్తూ బదిలీపై లక్కిరెడ్డిపల్లి మండలంలో వెలసిన అనంతపురం గంగమ్మ జాతర ఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం గంగమ్మ జాతరకు వచ్చు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలియజేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం


**కడప జిల్లా, సూర్య వాస్తవం:** నేడు ఎంపీడీవో సభా భవనం నందు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి కమలాపురం శాసన సభ భ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరుకానున్నారని, మండల సమస్యలపై ఆయన ఆరా తీస్తారని, మండల అధికారులు అందరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని, గత సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు ఏవైతే ప్రజా సమస్యలు సభ దృష్టికి తీసుకువచ్చారో అవి ఎంతవరకు కార్య రూపం దాల్చాయి, ఒకవేళ ఆపనులు చేపట్టకపోతే ఎందుకు చేపట్టలేదు వంటి వాటిపై మండల అధికారులు సమగ్రమైన సమాచారంతో మండల సమావేశానికి తప్పక హాజరుకావాలని, ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## అమ్మవారి శాలలో పూజలు నిర్వహించిన అనకాపల్లి ఎంపీ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** దసరా పండుగ శుభ సందర్భంగా శనివారం పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం లో అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయనాయుడు వారి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వారిని ప్రత్యేకంగా ఆలయ కమిటీ వారు సన్మానం చేశారు.

## వాసవీ మాత అలంకరణ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక మెయిన్ బజార్ లో వున్న అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ఏకాదశి సందర్భంగా ఆదివారం అమ్మవారికి వాసవీ మాత అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతోత్సవం నిర్వహించి, వాసవీ మాత కు పురవీధులలో పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అలరించిన వాసవీ మాత శమీ దర్శనం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** పసిడిపురి పట్టణంలో జరుగుతున్న దసరా ఉత్సవాల చివరి రోజు విజయదశమి పర్వదినం సందర్భంగా మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారి శాల) లో శనివారం విజయలక్ష్మి అలంకరణ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి అమ్మవారి శమీ దర్శనం ప్రారంభమైంది. కేరళ వాయిద్యాలు, కోయ నృత్యాల మధ్య ప్రజల కేరింతల నడుమ కొర్రపాడు రోడ్డులోని శమీ దర్శన మండపం వరకు వెళ్లి తిరిగి ఆలయం వరకు అమ్మవారి శమీ దర్శనం సాగింది. **ఘనంగా అమ్మవారి తొట్టి మెరవణి:** స్థానిక మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శనివారం రాత్రి 11 గంటల నుంచి పురవీధులలో అమ్మవారి తొట్టి మెరవణి గ్రామోత్సవం నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి పూలమాల సమర్పించారు.

# వైభవంగా దుర్గాదేవి అమ్మవారి గ్రామోత్సవం



**సిద్దవటం, సూర్యవాస్తవం:** సిద్ధవటం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సాయినగర్ లో భద్రాది భావనారాయణ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ట్రాక్టర్ లో ఉంచి ఆదివారం స్థానిక భక్తులు వైభంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుడు పుత్తా రామభద్రయ్య షోరూమ్ అదినేత పుత్తా బాబు ఏర్పాటు చేసిన దుర్గా దేవి అమ్మవారు శరన్నవరాత్రల్లో పలు దేవతా మూర్తుల అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. విజయ దశమి అనంతరం అమ్మవారికి ఆదివారం గ్రామోత్సవాన్ని గ్రామ పంచాయతీ లోని పురవీదుల్లో నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో అమ్మవారు రథం నివాస గృహాల గుమ్మము వద్దకు రాగానే గృహిణులు అమ్మవారికి కాయ, కర్పూరాలను, సమర్పించి తీర్థ ప్రసాదాలను, స్వీకరించారు. అమ్మవారి గ్రామోత్సవం ముందర స్థానిక మహిళా కళాకారులు నిర్వహించిన కోలాట నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం అమ్మవారిని పాత మాధవరం లోని సోమశిల వెనుక జలాల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన అధికారులు



**చెన్నూరు, సూర్య వాస్తవం:** కనపర్తి గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు దండు బోయిన బా లచంద్ర బలసింగన పల్లి గ్రామంలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్దతి, ఆధ్యాత్మిక పద్దతిలో సాగుచేస్తున్న పసుపు పంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఆదివారం ఉదయం, సాయంత్రం అగ్నిహెూత్రం తోపాటు ద్రవ జీవామృతం, పండ్లరసం ద్రావణం, బ్యాక్టీరియా కల్చర్, అనుజలం, పంచగవ్య, కవచ్, ఫసల్ ఘుట్టి, ఆవాల పిండి మరియు సైంధవ లవణము, సున్నం వంటి పదార్థాలు వాడటన్ని గమనించారు. జీరో గ్రాఫ్‌తో విత్తన శుద్ధి చేయడం జరిగింది. ఈ వినూత్న వ్యవసాయ పద్ధతుల తో ఖర్చు తక్కువ నాణ్యమైన దిగుబడులు వస్తాయని సదరు రైతు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.ప్రవీణ్ కుమార్, బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి పట్టు వస్త్రాలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి



**రాయచోటి, సూర్య వాస్తవం:** విజయదశమి సందర్భంగా పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం, వేదమంత్రోచ్చారణలతో మంత్రివర్యులను ఆలయంలోకి తీసుకెళ్లారు. వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నారు. విజయదశమి సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# బాలుర వసతి గృహంలో మోహన్‌కు సత్కారం



**నార్పల, సూర్య వాస్తవం:** నార్పల బాలురవసతిగృహం పూర్వపు విద్యార్థి మోహన్ కు ఆదివారం పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సత్కారం చేశారు. ఎర్రి తాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశం నిర్వహించారు. సంఘం ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఈసేవా కార్యక్రమాలకు నార్పల ముండ్లపాటి పోలీస్ నారప్ప, నల్లమ్మ దంపతుల కుమారుడు ముండ్లపాటి మోహన్ అందించిన సహాయ సహకారాలను గుర్తించి సత్కారం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.నార్పల బాలుర వసతి గృహంలో విద్య నభ్యసించి కంటి వైద్యులుగా నెల్లూరులో స్థిరపడి తనతో పాటు చదువుకున్న పేద విద్యార్థుల కోసం సహచర విద్యార్థుల అభ్యున్నతి కోసం సేవ చేయడమన్నది ఆత్మ తృప్తిని ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలోఎస్సీ బాలుర వసతి గృహం పూర్వపు విద్యార్థులు శివయ్య, వెంకట రాముడు, లక్షమయ్య, పెద్దన్న, సుంకులయ్య, వెంకటేష్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మనూరు సోదరులను కలిసిన టీడీపీ నాయకులు



**పామిడి, సూర్య వాస్తవం:** దసరా పండగను పురస్కరించుకొని శనివారం రోజు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులుని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాలతో సత్కరించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన పామిడి పట్టణ టిడిపి నాయకులు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, టీడీపీ నాయకులు నిమ్మకాయల శీనా, రఘు నాథ్ రెడ్డి తదితరులు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు.

# పారదర్శకంగా మద్యం టెండర్లకు ఓపెన్ లాటరీ నిర్వహించేందుకు చర్యలు

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం బ్యూరో, సూర్య వాస్తవం:** పారదర్శకంగా మద్యం టెండర్లకు సంబంధించి ఓపెన్ లాటరీ నిర్వహించేందుకోసం అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. ఆదివారం సాయంత్రం నగరం లోని జేఎన్టీయూ ఆడిటోరియంలో మద్యం టెండర్ల కోసం అవసరమైన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలసీ ప్రకారం మద్యం టెండర్లకు సంబంధించి ఓపెన్ లాటరీ నిర్వహించేందుకోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లాలో 136 మద్యం షాపులకు సంబంధించి మద్యం టెండర్లకు జేఎన్టీయూ ఆడిటోరియంలో ఓపెన్ లాటరీ ప్రక్రియను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు ఓపెన్ లాటరీ ప్రక్రియ మొదలవుతుందని, ఇందుకోసం రెండు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారుడికి ఎంట్రీ పాసులు ఇవ్వడం జరుగుతుందని, వారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఓపెన్ లాటరీ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, సిఐలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం గొప్ప పుణ్య కార్యం

### - ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి



**వీరబల్లి, సూర్య వాస్తవం:** విజయదశమి పురస్కరించుకుని స్థానిక దుర్గమ్మ తల్లి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతు మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని దుర్గమ్మ తల్లిని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని విజయదశమి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్నదానం గొప్ప పుణ్య కార్యమని ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్ర రెడ్డి, ఆలయ ధర్మకర్త సచ్చిదానంద స్వామి, శ్రీనివాసులు రెడ్డి, నాగమల్ రెడ్డి, మోహన్,జగిలి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు



**వీరబల్లి, సూర్య వాస్తవం:** స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా గత పది రోజుల నుండి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి కాక పురవీధుల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు రాత్రి అమ్మవారిని ప్రత్యేక పల్లకిలో ఊరంతా ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి భక్తాదులు ఖాయా కర్పూరాలు సమర్పించారు. అదేవిధంగా దుర్గమ్మ ఆలయంలో కూడా గత పది రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ఆలయ నీకి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రి కన్యకా పరమేశ్వరి దేవిని పల్లకిలో ఊరంతా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం వందలాది మంది భక్తాజులు పాల్గొని అమ్మవారికి బక్కాదులు కాయ కర్పూరాలు సమర్పించారు.

# వైస్ ఎంపీపీ భర్తకు నివాళులర్పించిన మెట్టు గోవిందరెడ్డి




**రాయదుర్గం, సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండల పరిధిలోని తిరిగేదొడ్డి గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ జయమ్మ భర్త అజ్జప్ప అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి నీవాళ్లు అర్పించి, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. పార్టీ అన్ని విధాలుగా మృతుని కుటుంబానికి అండగా ఉంటూ, రాబోయే రోజుల్లో ఆ కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మండల కన్వీనర్ లక్ష్మి కాంత్ రెడ్డి, వైసిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# "దో కమీనే" సినిమా ప్రారంభం

టాలీవుడ్ లో పలు సూపర్ హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకుడు సముద్ర వారసులు అరుణ్ మహాశివ, రామ్ త్రివిక్రమ్ హీరోలుగా "దో కమీనే" సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. "షోలే", "ఆర్ఆర్ఆర్" కలిపితే ఎలా ఉంటుందో అలాంటి స్క్రిప్ట్ తో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రాన్ని హారిక సమర్పణలో చందు క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ చంద్ర పులుగుజ్జు నిర్మిస్తున్నారు. సముద్ర దర్శకత్వం వహిస్తున్నారు. తస్మయి, శ్రీ రాధ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో యాక్టర్స్ శ్రీకాంత్, సుమన్, దర్శకులు బి గోపాల్, ఎఎస్ రవికుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి సుమన్ క్లాప్ నివ్వగా బి.గోపాల్ ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు, హీరో శ్రీకాంత్ స్క్రిప్ట్ అందించారు, నందమూరి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి సముద్ర మాట్లాడుతూ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా దో కమీనే సినిమాను రూపొందిస్తున్నాం. ఈ రోజు మా మూవీ ప్రారంభోత్సవానికి ఎంతోమంది మిత్రులు, పెద్దలు వచ్చి ఆశీర్వదించారు. వారికి కృతజ్ఞతలు చెబుతున్నాం. నా మిత్రుడు చంద్ర ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. నవంబర్ 3వ వారం నుంచి దో కమీనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. మా మూవీ రిలీజ్ అయ్యాక దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు. నిర్మాత చంద్ర పులుగుజ్జు మాట్లాడుతూ అందరికీ దసరా శుభాకాంక్షలు. మా చంద్ర క్రియేషన్స్ బ్యానర్ లో దో కమీనే సినిమాను ఘనంగా లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. సముద్ర గారి దర్శకత్వంలో ఒక మంచి మూవీతో మీ ముందుకు రాబోతున్నాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుతున్నాం. మీ సపోర్ట్ ఉంటే మరిన్ని మంచి చిత్రాలు మా సంస్థ నుంచి వస్తాయి. అన్నారు. హీరోయిన్ తస్మయి మాట్లాడుతూ దో కమీనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నాను. చాలా మంచి క్యారెక్టర్ తో హీరోయిన్ గా పరిచయం కావడం సంతోషంగా ఉంది. అరుణ్, రామ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. మీ అందరి సపోర్ట్ మా మూవీకి ఉండాలని కోరుకుంటున్నాం. అన్నారు. హీరో రామ్ త్రివిక్రమ్ మాట్లాడుతూ నాన్న సముద్ర గారి దర్శకత్వంలో నటించాలనేది నా డ్రీమ్. ఆ కల ఇంత త్వరగా నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది. అందుకు మా ప్రొడ్యూసర్ చంద్రగారికి థ్యాంక్స్ చెబుతున్నాం. త్వరలోనే ఒక మంచి చిత్రంతో మీ ముందుకు వస్తాం. అన్నారు. హీరో అరుణ్ మహాశివ మాట్లాడుతూ హీరోగా నేను ఇండస్ట్రీకి రాగలనా అని అనుకునేవాడిని. చంద్ర గారి ప్రొడక్షన్ తో దో కమీనే సినిమా చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. చంద్ర గారితో పాటు నాన్న సముద్ర గారికి థ్యాంక్స్ చెబుతున్నా. మంచి టీమ్ మా మూవీకి కుదిరింది. ప్రేక్షకులకు అన్ని ఎలిమెంట్స్ అందించే సినిమా అవుతుందని ఆశిస్తున్నాం అన్నారు. నటి భవ్య మాట్లాడుతూ దో కమీనే సినిమాలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. అరుణ్, రామ్, గీత, తస్మయి ..మేమంతా మంచి టీమ్ లా వర్క్ చేయాలని అనుకుంటున్నాం. మీ బ్లెస్సింగ్స్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. నటి గీత మాట్లాడుతూ మా దో కమీనే సినిమా ప్రారంభోత్సవానికి వచ్చి బ్లెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ మూవీలో మంచి క్యారెక్టర్ లో నటిస్తున్నాను. సముద్ర గారి దర్శకత్వంలో నటిగా పరిచయం కావడం సంతోషంగా ఉంది. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ వినోద్ మాట్లాడుతూ సముద్ర గారి సినిమాకు మ్యూజిక్ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇప్పటికే 5 పాటలు రికార్డ్ చేశాం. బీజీఎం కూడా బాగా చేయబోతున్నాం. దో కమీనే సినిమా మంచి కంటెంట్ తో ఆకట్టుకుంటుంది. అన్నారు.






నటి శివపార్వతి మాట్లాడుతూ సముద్ర గారి గురించి నేను కొత్తగా చెప్పనక్కర్లేదు. ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. వారి పిల్లలు ఇద్దర్ని చూస్తుంటే మంచి స్పార్క్ ఉంది అనిపిస్తోంది. ఈ టీమ్ అంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. దో కమీనే సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటీనటులు అరుణ్ మహాశివ, రామ్ త్రివిక్రమ్, తస్మయి, శ్రీ రాధ, భవ్య, గీత, సుమన్, కన్నడ కిషోర్, సునీల్, బ్రహ్మానందం, అలీ, రవి కాలే, అజయ్ ఘోష్, బాహుబలి ప్రభాకర్, ఈశ్వరీ రావ్, గోలిసోడ మధు, ఝాన్సీ, జేఎల్ శ్రీనివాస్, రాణి తిరుమల శెట్టి, సునీత ప్రియదర్శి, సీఎస్ఆర్, శాంతి కృష్ణన్, కోమలపాటి గీత, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా నారా రోహిత్ నిశ్చితార్థం



**హైదరాబాద్ :** ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్, నటి సిరీ లెల్లల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. త్వరలో పెళ్లి పీటలెక్కనున్న ఈ జంట నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు, ఇరు కుటుంబాల పెద్దలతో పాటు, అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు. నారా రోహిత్..చంద్రబాబు సోదరుడి కుమారుడు. 'బాణం' చిత్రంతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టారు. 'సోలో', 'సారొచ్చారు', 'ఒక్కడినే', 'ప్రతినిధి', 'రౌడీ ఫెలో', 'అసుర', 'జో అచ్యుతానంద' తదితర చిత్రాల్లో రోహిత్ కథానాయకుడిగా నటించి మెప్పించారు. ఈ ఏడాది విడుదలైన 'ప్రతినిధి 2' చిత్రీకరణ సమయంలోనే నటి సిరితో ఆయనకు పరిచయం ఏర్పడింది. అనంతరం ఇరువురు ఇష్టపడి కుటుంబ పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నారు.

## మెగాస్టార్ 'విశ్వంభర' టీజర్ విడుదల

**హైదరాబాద్ :** చిరంజీవి హీరోగా నటిస్తోన్న 'విశ్వంభర' టీజర్ విడుదలైంది. 'దసరా' పర్వదినాన్ని పురస్కరించుకొని చిత్ర బృందం శనివారం టీజర్ రిలీజ్ చేసింది. చిరంజీవి మాస్ అవతార్, పవర్‌ఫుల్ డైలాగులు, గ్రాండ్ విజువల్స్‌తో ఈ టీజర్ ఆద్యంతం సినీప్రియులను అలరించేలా సాగింది. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి కీరవాణి మ్యూజిక్ అందిస్తుండగా.. యు.వి.క్రియేషన్స్ పతాకంపై..విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు.






## రికార్డుల దసరా..
# సంజు శాంసన్, సూర్య విశ్వరూపం

### - ఉప్పల్‌లో భారత్ రికార్డు స్కోరు
### 3-0తో టీ20 సిరీస్ క్లీన్‌స్వీప్




25 సిక్సలు, 22 ఫోర్లు.. దసరా ధమాకాతో ఉప్పల్ స్టేడియం ఊగిపోయింది. పరుగుల సునామీతో ఉప్పల్ ఓ సంద్రాన్ని తలపించింది. సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ వీర విహారం చేయటంతో బంగ్లాదేశ్ బౌలర్లు చేతులెత్తేశారు. విధ్వంసక ఇన్నింగ్స్‌లకు సరికొత్త నిర్వచనం ఇస్తున్నట్టు బాదిన సంజు, సూర్య టీ20 ఫార్మాట్‌లో రెండో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా భారత్‌ను నిలిపారు. సంజు శతకం, సూర్య అర్థ సెంచరీతో భారత్ తొలుత 297 పరుగుల ఆల్‌టైమ్ రికార్డు స్కోరు సాధించగా.. ఛేదనలో బంగ్లాదేశ్ 164 పరుగులే చేసింది. మూడు మ్యాచుల టీ20 సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది.

**హైదరాబాద్ :** పొట్టి ఫార్మాట్‌లో టీమ్ ఇండియా అదరగొట్టింది. గౌతం గంభీర్, సూర్యకుమార్ యాదవ్ కాంబినేషన్‌లో టీమ్ ఇండియా వరుసగా ఆరు మ్యాచుల్లో విజయాలు సాధించింది. శ్రీలంకపై 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. తాజాగా బంగ్లాదేశ్‌పై సైతం 3-0తో క్లీన్‌స్వీప్ విజయం సాధించింది. వరుసగా మూడో మ్యాచ్‌లో ఏకపక్ష విజయం సాధించిన భారత్.. హైదరాబాద్‌లో రికార్డులను తిరగరాసింది. సంజు శాంసన్ (111, 47 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సలు) సెంచరీతో చెలరేగగా.. సూర్యకుమార్ యాదవ్ (75, 35 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సలు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో వీర విహారం చేశాడు. రియాన్ పరాగ్ (34, 13 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సలు), హార్దిక్ పాండ్య (47, 18 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సలు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో కదం తొక్కారు. బ్యాటర్ల మెరుపు విన్యాసాలతో భారత్ తొలుత 20 ఓవర్లలో 6 వికెట్లకు 297 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఛేదనలో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 164 పరుగులే చేసింది. తౌహిద్ హృదరు (63, 42 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలు), లిటన్ దాస్ (42, 25 బంతుల్లో 8 ఫోర్లు) రాణించారు. స్పిన్నర్ రవి బిష్ణోరు (3/30), మయాంక్ యాదవ్ (2/32) బంతితో మెరిశారు. 133 పరుగుల తేడాతో మూడో టీ20లో విజయం సాధించిన టీమ్ ఇండియా.. 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. శతక వీరుడు సంజు శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా.. ఆల్‌రౌండ్ షోతో హార్దిక్ పాండ్య 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

**సంజు శతక విహారం :** టాస్ నెగ్గిన తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఓపెనర్ అభిషేక్ శర్మ (4) వికెట్‌ను ఆరంభంలోనే కోల్పోయింది. కానీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (75) జతగా సంజు శాంసన్ (111) విశ్వరూపం చూపించాడు. 8 ఫోర్లు, 2 సిక్సలతో 22 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన సంజు.. ఆ తర్వాత వాయువేగంతో పరు గులు పిండుకున్నాడు. ఇన్నింగ్స్ 9వ ఓవర్లో రిషద్ హుస్సేన్‌పై సంజు సిక్సర్ల సునామీ సృష్టించాడు. తొలి బంతికి పరుగు చేయని సంజు.. ఆ తర్వాత వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టాడు.

**స్కోరు వివరాలు :**

**భారత్ ఇన్నింగ్స్ :** సంజు (సి) మెహిది (బి) ముస్తాఫిజుర్ 111, అభిషేక్ (సి) మెహిది (బి) హసన్ షకిబ్ 4, సూర్య (సి) రిషద్ (బి) మహ్మదుల్లా 75, రియాన్ పరాగ్ (సి) దాస్ (బి) టస్కిన్ 34, హార్దిక్ పాండ్య (సి) రిషద్ (బి) హసన్ షకిబ్ 47, రింకూ సింగ్ నాటౌట్ 8, నితీశ్ (సి) మెహిది (బి) హసన్ షకిబ్ 0, వాషింగ్టన్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 17, మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 297.

**వికెట్ల పతనం :** 1-23, 2-196, 3-206, 4-276, 5-289, 6-289.

**బౌలింగ్ :** మెహిది హసన్ 4-0-45-0, టస్కిన్ 4-0-51-1, హసన్ షకిబ్ 4-0-66-3, ముస్తాఫిజుర్ 4-0-52-1, రిషద్ 2-0-46-0, మహ్మదుల్లా 2-0-26-1.

**బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ :** పర్వేజ్ (సి) పరాగ్ (బి) మయాంక్ 0, హసన్ (సి) వరుణ్ (బి) వాషింగ్టన్ 15, నజ్ముల్ (సి) సంజు (బి) బిష్ణోయ్ 14, దాస్ (సి) తిలక్ (బి) బిష్ణోయ్ 42, హృదరు నాటౌట్ 63, మహ్మదుల్లా (సి) పరాగ్ (బి) మయాంక్ 8, మెహిది హసన్ (సి) పరాగ్ (బి) నితీశ్ 3, రిషద్ (సి) అభిషేక్ (బి) బిష్ణోయ్ 0, హసన్ షకిబ్ నాటౌట్ 8,

**ఎక్స్‌ట్రాలు :** 11, మొత్తం : (20 ఓవర్లలో 7 వికెట్లకు) 164. వికెట్ల పతనం : 1-0, 2-35, 3-59, 4-112, 5-130, 6-138, 7-139.

**బౌలింగ్ :** మయాంక్ 4-0-32-2, హార్దిక్ 3-0-32-0, వాషింగ్టన్ 1-0-4-1, నితీశ్ 3-0-31-1, రవి 4-1-30-3, వరుణ్ 4-0-23-0, అభిషేక్ 1-0-8-0.

## పవర్ లిఫ్టింగ్‌లో సాదియా అల్మాస్‌కు బంగారు పతకాలు




**మంగళగిరి (గుంటూరు జిల్లా) :** దక్షిణాఫ్రికా సన్‌సిటీలో జరుగుతున్న కామన్‌వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సాదియా ఆల్మాస్ నాలుగు బంగారు పతకాలు సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని తెలిపారు. మంగళగిరిలో వారు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 4 నుండి 13వ తేదీ వరకు సన్ సిటీలో జరుగుతున్న కామన్‌వెల్త్ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్, జూనియర్ పోటీల్లో గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన షేక్ సాదియా అల్మాస్ 57 కిలోల అండర్ జూనియర్ విభాగంలో స్క్వాట్ -185 కిలోల పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం, బెంచ్‌ప్రెస్ 95 కిలోలు, డెడ్‌లిఫ్ట్ 180 కిలోలు ఓవరాల్‌గా 460 కిలోలు లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఈ విజయం పట్ల ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. అల్మాస్‌ను, ఆమెకు శిక్షణ ఇచ్చిన కోచ్ షేక్ సంధానిని సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరావు, ఎపి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు మద్ది ప్రభాకరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )